తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




బుధవారం జనవరి 7, 2026 | సంపుటి :03 | సంచిక :187 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## బస్సులు లేకపోతే సామాన్యులెలా ప్రయాణిస్తారు?:

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

దేశ రాజధాని దిల్లీ, పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రత కొనసాగుతోన్న విషయం తెలిసిందే. దిల్లీలో వాయు కాలుష్యంపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశ రాజధానిలో పెరుగుతున్న వాయు కాలుష్యానికి బస్సులు, ట్రక్కులే కారణమని చెప్పడం చాలా సులువని.. కానీ, వాటిని నిలిపివేస్తే సామాన్య ప్రజలు ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించింది. కాలుష్యం ప్రస్తావన వచ్చినప్పుడల్లా రైతులను నిందించడం సరికాదంటూ వ్యాఖ్యానించింది.



2లో

## ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ



కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ సోమవారం సాయంత్రం దిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రిలో చేరారు. నగరంలో కాలుష్యం పెరగడం వల్ల చాలా రోజులుగా సోనియా దగ్గుతో బాధ పడుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. రొటీన్ చెకప్‌లో భాగంగానే ఆమె ఆస్పత్రిలో చేరినట్టు తెలిపాయి. సోనియా ఆరోగ్యం నిలకడగానే ఉందని, చికిత్స కొనసాగుతోందని పేర్కొన్నాయి. ప్రస్తుతం ఆమె వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు.

## పేమెంట్ కోటాలో రేవంత్‌కు సీఎం పదవి



జనగామ టౌన్: కాంగ్రెస్‌లో అనేక మంది సీనియర్లను కాదని పేమెంట్ కోటాలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. జనగామ జిల్లా కేంద్రంలో మంగళవారం నూతనంగా గెలిచిన బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

"ఏ వాగు, ఏ వంక ఎక్కడ ఉందో సీఎంకు తెలియదు. దేవాదుల.. గోదావరి కిందనే ఉందా? అని అడగటం ఆయన అజ్ఞానాన్ని తెలియజేస్తుంది. అలాంటి వ్యక్తి శాసనసభలో నీళ్ల గురించి.. కేసీఆర్‌కు చెబుతారట.. ఇంతకంటే హాస్యాస్పదం మరొకటి ఉండదు. ▶2

## 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ ల్యాబ్



హైదరాబాద్: సింగరేణి కార్మికుల సంక్షమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ ల్యాబ్ ప్రారంభిస్తామని చెప్పారు. సింగరేణిపై శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

"32 మంది వైద్యుల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం. త్వరలో భర్తీ చేస్తాం. 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక ప్రక్రియ జరుగుతోంది. సింగరేణి ఆస్పత్రుల్లో మార్చి నాటికి వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తాం. విశ్రాంత ఉద్యోగులు అక్కడ మందులు అందించేలా చర్యలు చేపడతాం" అని భట్టి విక్రమార్క తెలిపారు.

## ఇరుసుమండలో అదుపులోకి రాని బ్లోఅవుట్..

### కొనసాగుతున్న ఫైర్ ఫైటింగ్



- తీవ్ర ప్రయత్నాలు: మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చేందుకు ఓఎన్జీసీ సిబ్బంది, అగ్నిమాపక దళాలు శ్రమిస్తున్నాయి.
- నీటి మళ్లింపు: మంటలను ఆర్పడానికి గూడవల్లి పంట కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని భారీగా తరలిస్తున్నారు.
- రంగంలోకి నిపుణులు: రాజమహేంద్రవరం, నర్సాపురం ఓఎన్జీసీ బృందాలతో పాటు ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఘటనా స్థలికి చేరుకుంది.

మలికిపురం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ బ్లోఅవుట్‌లో మంటలను పూర్తి స్థాయిలో అదుపులోకి తెచ్చేందుకు ఓఎన్జీసీ సిబ్బంది సహా అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గూడవల్లి పంట కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని మళ్లించి మంటలను అదుపుచేస్తున్నారు. రాజమహేంద్రవరం, పేజి 2లో

## హిల్ట్ పాలసీలో లోపాలు సవరించాలి

- పరిశ్రమలను మూసేసేలా ప్రభుత్వ విధానాలు
- బిజెపి శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు



హిల్ట్ పాలసీకి సంబంధించి సబ్ కమిటీ నిర్ణయాలను ఎందుకు బయట పెట్టలేదని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. జీవో 27 చాలా వివాదాస్పదంగా ఉందని అన్నారు. పేజి 2లో

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత కూటమిదే

- ప్రచారం చేసుకోవడం వైకాపాకు అలవాటే
- మండిపడ్డ ఎపి బిజెపి చీఫ్ పిఎన్‌వి మాధవ్



భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత కూటమి ప్రభుత్వ విజయమని, ఈ ఘనత తమదేనంటూ ప్రచారం చేస్తున్న వైసీపీపై ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ మండిపడ్డారు. ఏ పనీచేయని వైకాపాకు ఇలాంటి ప్రచారాలు చేసుకోవడం అలవాటేనన్నారు. మంగళవారం విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత నూటికి నూరు శాతం కూటమిదేనని ఆయన స్పష్టం చేశారు. అందులో ఏ మాత్రం సందేహం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అరాచకం సృష్టించి.. సంపద లేకుండా చేశారని మండిపడ్డారు. ఇప్పుడన్నీ తామే చేశామని వైసీపీ నేతలు చెబుతారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. 2లో

## భోగాపురం పూర్తి చేసిన ఘనత బాబుదే



- అన్ని పనులు దగ్గరుండి చేయించిన చంద్రబాబు
- వైకాపా పాత్ర కించిత్తు కూడా లేదన్న పట్టాభి

భోగాపురం విమానాశ్రయానికి అనుమతులు తీసుకుని రావడంతో పాటు, పూర్తి చేసిన ఘనత సిఎం చంద్రబాబుకు దక్కుతుందని తెదేపా నేత పట్టాభిరామ్ అన్నారు. పట్టుదలతో విమానాశ్రయం పూర్తి చేయించిన చంద్రబాబు అభినదనీయుడన్నారు. అయితే దీనికి అనుమతులు తెచ్చామంటూ వైకాపా అవాస్తవాలు ప్రచారం చేస్తోందని పట్టాభిరామ్ అన్నారు. 2016లోనే సైట్ క్లియరెన్స్ అనుమతులను సీఎం చంద్రబాబు సాధించారని చెప్పారు. భూసేకరణతో పాటు రైతులకు నష్టం జరగకుండా జీవో ఇచ్చారన్నారు. విమానాశ్రయానికి చంద్రబాబే అంకురార్పణ చేశారని వివరించారు. భోగాపురం విమానాశ్రయంపై పట్టాభి ప్రజెంటేషన్ ఇచ్చారు. భోగాపురం విమానాశ్రయానికి చంద్రబాబు ఎస్‌పీవీ ఏర్పాటుచేశారు. దీనికోసం అధికారులను నియమించారు. చంద్రబాబు క్రెడిట్ చోరీ చేస్తున్నట్లు వైకాపా పేటీఎం బ్యాచ్‌లు ఆరోపిస్తున్నాయి. పేజి 2లో

## కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

- మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన
- నగరంలోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు
- నగరంలో పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం
- పారిశ్రామక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం
- హిల్ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ..మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు. పేజి 2లో



## సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ, తెలంగాణ జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత తెలిపారు. పేజి 2లో

తెలుగు-వెలుగు

బుధవారం జనవరి 7, 2026

# సంపాదకీయం

## ప్రమాదకర దిశగా ఆర్థిక వ్యవస్థ

భారతదేశ బీమా రంగంలోకి 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతిస్తూ ప్రతిపాదించిన ఒక చట్టాన్ని బిజెపి ప్రభుత్వం ఈ మధ్యనే పార్లమెంటులో ఆమోదింపజేసుకుంది. ఇండియా ఆర్థిక వ్యవస్థలో "ప్రధానమైన సంస్కరణలకు" ఇది ప్రారంభం అని ప్రధానమంత్రి ప్రకటించారు. అంటే మన దేశ ఆర్థిక సంస్థలను మరింత ఎక్కువగా ప్రైవేటు రంగానికి, ముఖ్యంగా విదేశీ సంస్థలకు అప్పజెప్పడమే ఈ సంస్కరణల ఉద్దేశం. స్వాతంత్ర్యానంతర కాలంలో ఆర్థిక రంగంలో అనుసరిస్తూ వచ్చిన విధానం నుంచి ఇది తిరుగుదారి పట్టడమేనని నిస్సందేహంగా చెప్పవచ్చు.

చాలా కాలంగా ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్, అమెరికా ప్రభుత్వం మన దేశ ఆర్థిక విధానంలో ఇటువంటి తిరోగమనాన్ని కోరుకుంటున్నాయి. ఒకవేళ మొత్తం ఆర్థిక సంస్థలన్నింటినీ ఒకేసారి ప్రైవేటుపరం చేయడం వెంటనే సాధ్యపడకపోతే కనీసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నైనా ప్రైవేటుపరం చేసి తద్వారా ప్రభుత్వం ఒక 'సంకేతాన్ని' పంపవచ్చు గదా అని అమెరికన్ ప్రభుత్వం లోని ఒక సీనియర్ అధికారి సలహా కూడా ఇచ్చాడు! కేంద్రంలో కాంగ్రెస్ నాయకత్వంలో ప్రభుత్వం నడుస్తున్న కాలంలో, ఆ పార్టీ నయా ఉదారవాద సంస్కరణలకు ఎంత సానుకూలం అయినా, ఇటువంటి చర్చ చేపట్టడానికి సిద్ధపడలేదు. అయితే, భారతీయ కార్పొరేట్ల సేవ చేయడంలో బిజెపి ఎంత వరకైనా తెగించేందుకు సిద్ధం. ఇప్పుడు ఆ కార్పొరేట్ల ప్రయోజనాలు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రయోజనాలతో మరింత సన్నిహితంగా కలగలిసిపోతున్నాయి. అందుచేత సామ్రాజ్యవాద శక్తులు కోరుకుంటున్న 'సంస్కరణలను' అమలు చేయడానికి, అంటే, ఆర్థిక సంస్థలను ప్రైవేటుపరం చేయడానికి, విదేశీ ఆధిపత్యం కిందకు తీసుకురావడానికి ప్రణాళికలు వేస్తోంది.

స్వాతంత్ర్యం సాధించుకున్నాక అప్పటివరకూ విదేశీ పెత్తనం కింద ఉండిన ఆర్థిక సంస్థలను ఆ పెత్తనం నుంచి విముక్తి చేసుకున్నాం. ఇప్పుడు మళ్ళీ ఆ విదేశీ పెత్తనం కిందకే వాటిని నెడుతోంది బిజెపి ప్రభుత్వం. ఆనాడు విదేశీ పెత్తం నుంచి బైట పడేయడానికి ఎందుకు పూనుకున్నదీ పరిశీలించడం ఇప్పుడు ఉపయోగకరం. మొదటిది:"ఉత్పత్తి"కి, "స్పెక్యులేషన్"కి మధ్య తేడాను విదేశీ పెట్టుబడి చూడదు. ఇంతకూ ఆ రెండింటికీ మధ్య తేడా ఏమిటి? ఒకానొక ఆస్తిని కొనుగోలు చేసేది దానిని 'నిలుపుకోవడం' కోసం అయితే (అంటే, ఆ ఆస్తి ద్వారా కొన్ని ఏళ్ళ పాటు ఆదాయం పొందే ఉద్దేశంతో) దానిని "ఉత్పత్తి" కోసం చేసిన కొనుగోలుగా పరిగణిస్తాం. అదే ఒకానొక ఆస్తిని కొనుగోలు చేసేది దానిపై వచ్చే ఆదాయం కోసం కాకుండా, వీలైనంత త్వరగా దానిని మళ్ళీ ఎక్కువ ధరకు అమ్ముకుని లాభం పొదే ఉద్దేశంతోనైతే దానిని "స్పెక్యులేషన్" అంటాం. ప్రైవేటు ఆర్థిక సంస్థలు ఈ రెండు రకాల లావాదేవీల మధ్య తేడాతో నిమిత్తం లేకుండా వ్యవహరిస్తాయి. అందుచేత తమ వద్ద నుండే ఆర్థిక వనరులలో ఒక భాగాన్ని ఉత్పత్తి కోసం వినియోగించకుండా స్పెక్యులేషన్ కోసం దాచిపెడతాయి. ఇలా ఆర్థిక వనరులను దాచిపెట్టడం మూడవ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలకు దుర్భరంగా పరిణమిస్తుంది.

రెండవ అంశం: ఆర్థిక వనరులను పెట్టుబడిగా పెట్టే విషయంలో కూడా (అంటే రుణాలు ఇచ్చే విషయంలో) వేరు వేరు రుణ గ్రహీతలను వేరువేరుగా చూడడం ప్రైవేటు ఆర్థిక సంస్థల స్వభావం. వలసపాలన కాలంలో కూడా బ్యాంకులు ఎక్కువగా విదేశీ పెత్తనంలో ఉన్నప్పుడు భారతీయ వ్యాపారులు రుణాలు కోరినప్పుడు వారిపట్ల వివక్షపూరితంగా వ్యవహరించాయి. అప్పుడు భారతీయ కార్పొరేట్ సంస్థలు తమ స్వంత ఆర్థిక సంస్థలను ఏర్పాటు చేసుకుని వాటిద్వారా తమకు కావలసిన పెట్టుబడులను సమకూర్చుకోవడం కోసం ప్రయత్నించాయి. అదే సమయంలో ఆ సంస్థలు సైతం తమ వద్దకు రుణాలకోసం వచ్చిన చిన్న పెట్టుబడిదారులను, రైతులను, వృత్తిదారులను తిరస్కరించాయి.

ద్రవ్య వ్యవస్థ అనేది పెట్టుబడిని నియంత్రించే వ్యవస్థ. ఎవరెవరికి ఈ ద్రవ్యం అందుతుంది, ఏ యే ప్రాంతాలకు అందుతుంది, ఎటువంటి కార్యకలాపాల కోసం అది వెచ్చించబడుతుంది వంటి అంశాలను అది నియంత్రిస్తుంది. తద్వారా ఒక దేశ ఆర్థిక వృద్ధి ఎంత వేగంతో, ఏ పద్ధతిలో ముందుకు సాగుతుంది అన్నది నియంత్రించబడుతుంది. ప్రైవేటు సంస్థల చేతుల్లో ఈ ద్రవ్య వ్యవస్థ ఉన్నంతకాలం అది అనుసరించిన వివక్షపూరిత వైఖరి వలన దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి దారీతెన్నూ లేకుండా పోయింది. పైగా ఆర్థిక వృద్ధికి అవరోధంగా కూడా మారింది.

విదేశీ పెత్తనంలో ద్రవ్య వ్యవస్థ ఉండినందువలన కలిగిన అనుభవాలు, దాని పట్ల ఏర్పడిన మౌలిక అవగాహన కారణంగానే ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను 1955లో జాతీయం చేసింది కేంద్ర ప్రభుత్వం. అదే ఇప్పటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. 1956లో జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేసింది. అదే ఇప్పటి ఎల్ఐసి. 1969లో 14 ప్రధాన ప్రైవేటు బ్యాంకులని, తిరిగి 1980లో మరో 6 ప్రైవేటు బ్యాంకులని జాతీయం చేసింది. ఈ విధంగా దేశ ద్రవ్య వ్యవస్థ ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చినందువలన వ్యవసాయ రంగంలోకి అంతకు ముందు ఎన్నడూ లేని విధంగా సంస్థాగత రుణ ప్రవాహం వచ్చింది. అది హరిత విప్లవాన్ని ఆచరణసాధ్యం చేసింది. భారతదేశం ఆహార రంగంలో స్వయంసమృద్ధిని సాధించగలిగింది. 1960వ దశకం వరకూ భారతదేశం అమెరికా నుండి దిగుమతి చేసుకునే ఆహార ధాన్యాలమీద ఆధారపడవలసిన పరిస్థితి ఉండేది. దాంతో అమెరికన్ సామ్రాజ్యవాదపు రకరకాల కుట్రపూరిత చర్యలకు బలి కావలసి వచ్చేది. ఎప్పుడైతే ఆహార స్వయంసమృద్ధి సాధించామో అప్పటినుంచీ ఆ దుస్థితిని అధిగమించగలిగాం. కాని అమెరికన్ సామ్రాజ్యవాదం మాత్రం మళ్ళీ పాత పరిస్థితిని ఎలాగైనా తేవాలన్న కుట్రలను కొనసాగిస్తూనే వుంది.

మన దేశ ద్రవ్య వ్యవస్థ ప్రధానంగా ప్రభుత్వ సంస్థల ఆధీనంలో ఉంది గనుకనే, అమెరికాలో "హౌసింగ్ బబుల్" బద్దలైనప్పుడు (రియల్ ఎస్టేట్ రంగంలో సంక్షభం) ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ యావత్తూ అతలాకుతలం అయిపోయింది. ఇండియా వంటి అతి కొద్ది దేశాలు మాత్రమే దాని ప్రభావాన్ని తట్టుకుని నిలబడగలిగాయి. ఒక్క ఐసిఐసిఐ బ్యాంక్ మినహా, తక్కిన భారతీయ బ్యాంక్‌లలో విదేశీ వాటాలు చాలా తక్కువ. అంతేగాక ఎగ్గొట్టే రుణాల, నష్టదాయక ఆస్తుల శాతమూ తక్కువే. ప్రభుత్వ యాజమాన్యం కింద ఉంటున్నందువల్లే ప్రజల సంపద ఆవిరి అయిపోకుండా కాపాడడం సాధ్యపడింది.

ఆర్థిక ఉదారవాద విధానాలు చేపట్టాక మన దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టత కొంతవరకూ దెబ్బతింది. వ్యవసాయ రంగంలోకి వచ్చే సంస్థాగత రుణాలు చాలా తగ్గిపోయాయి. ఆ స్థానంలో బ్యాంకుల నుండి ప్రైవేటు వ్యక్తులు రుణాలు తక్కువ వడ్డీలకు తీసుకుని తిరిగి రైతులకు అధిక వడ్డీలకు రుణాలిచ్చే పద్ధతి వచ్చింది. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం ఇంకా కొంతవరకూ పటిష్టత కలిగివున్న దేశ ద్రవ్య వ్యవస్థను కూడా దెబ్బ తీసి విదేశీ పెత్తనం కిందకి నెట్టడానికి వీలుగా ప్రైవేటీకరణకు పూనుకుంటోంది.

బీమా వ్యాపారంలో ఇంతవరకూ విదేశీ వాటాల శాతానికి పరిమితి ఉంటూవచ్చింది. ఇప్పుడు దానిని పూర్తిగా ఎత్తేయడాన్ని సమర్థించుకుంటూ ప్రభుత్వం చేస్తున్న వాదనలలో ఏమాత్రమూ పస లేదు. ఆ వాదనల్లో ఒకటి ఇలా ఉంది: "విదేశీ వాటాలకు ఉన్న పరిమితిని పూర్తిగా ఎత్తేస్తే అప్పుడు బీమా రంగం లోకి విదేశీ పెట్టుబడులు గణనీయంగా వస్తాయి. దానివలన బీమా వ్యాపారాన్ని ఇంకా విస్తరించవచ్చు. దాని నాణ్యత కూడా పెరుగుతుంది. అప్పుడు ప్రజల నుండి పోగుబడే పెట్టుబడితో వేగంగా అభివృద్ధి చెందవచ్చు". కాని విదేశీ సంస్థలు అలా పోగుబడ్డ పెట్టుబడిని విదేశాల్లో స్పెక్యులేషన్ కోసం మళ్ళిస్తే అప్పుడేమౌతుంది? ఇటు దేశాభివృద్ధికీ అది తోడ్పడదు. అటు పాలసీదారుల సొమ్ముకూ భద్రత ఉండదు. రెండో వాదన ఇలా ఉంది:"ఇప్పుడు బంగారంలోనో, రియల్ ఎస్టేట్ లోనో పెట్టుబడులు పెడుతున్న వినియోగదారులు బీమా వ్యాపారం గనుక విదేశీ పెత్తనం కిందికి పోతే అప్పుడు ఆ బీమా వ్యాపారంలోనే పెట్టడానికి ముందుకొస్తారు. అలా వచ్చిన డబ్బు అభివృద్ధికి ఉపయోగపడుతుంది." ఒకసారి విదేశీ సంస్థలు పాలసీదారుల సొమ్మును స్పెక్యులేషన్ కోసం మళ్ళించడం మొదలుబెట్టాక, లేదా ఆ సొమ్మును ఉపయోగించి చిన్న సంస్థలను గుత్త సంస్థలు స్వాహా చేయడానికి పూనుకున్నాక, లేదా తమ లాభాల వాటాను పెంచుకుంటూ పోవడం మొదలుబెట్టాక ఇక పాలసీదారులకు దక్కేది ఏమీ ఉండదు. ఇలా బీమా వ్యాపారాన్ని పూర్తిగా విదేశీ సంస్థల ఆధిపత్యానికి అప్పగిస్తే అప్పుడు అంతర్జాతీయ మదుపుదారులకు మన మీద విశ్వాసం పెరుగుతుందని, ప్రస్తుతం ఇక్కడినుండి బైటకు తరలిపోతున్న పెట్టుబడుల ప్రవాహవేగం ఆగుతుందని, అప్పుడు రూపాయి విలువ పడిపోవడం అనేది ఆగుతుందని (ప్రస్తుతం ఆసియాలోకెల్లా అత్యంత బలహీనమైన కరెన్సీగా మన రూపాయి ఉంది!),

## కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్ రెవల్యూషన్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపి, రాబోయే తరాలకు ఒక 'క్లీన్ ఎన్విరాన్ మెంట్'ను అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీకి శ్రీకారం చుట్టిందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. చాలా మంది హిల్ట్ పాలసీని కేవలం పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా మార్చే ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్' ప్రక్రియగా చూస్తున్నారు. కానీ ఇది కేవలం రెవెన్యూ రికార్డుల్లో మార్పు కాదు. 'పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి, మన పిల్లలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు విషరహితమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం. ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఆరోగ్యకరమైన పునాది అని మంత్రి వివరించారు. 1970వ దశకంలో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలైంది. అప్పట్లో బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు నగరం వెలుపల ఉండేవి. కానీ నేడు..ఈ ప్రాంతాలు నగరం నడిబొడ్డున చేరాయి. ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిశాయి. పరిశ్రమల చిమ్నీల నుండి వచ్చే విషపూరిత పొగ నేరుగా బెడ్‌రూమ్‌ల్లోకి ప్రవేశిస్తోంది. నివాస గృహాలకు, పరిశ్రమలకు మధ్య ఉండాల్సిన 'బఫర్ జోన్' మాయమైపోయింది.

మనం మన పిల్లల కోసం కోట్ల ఆస్తులు కూడబెట్టవచ్చు కానీ, వారు పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం అయితే ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఇది 'బిడ్డలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చి తాగమన్నట్టు' ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదని, మనం ఈ భూమికి యజమానులం కాదని, కేవలం ధర్మకర్తలం మాత్రమేనని గుర్తుచేశారు.

చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే అడుగుతో మొదలవుతాయని, అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని ఆపడానికి ఆ మొదటి అడుగు తెలంగాణ నుండే ఎందుకు పడకూడదని మంత్రి శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. రాజకీయ విమర్శలు పట్టించుకోకుండా, నేల మనుగడ కోసం, పిల్లల ప్రాణాలను కాపాడటం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం భుజానెత్తుకుందని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించడం ద్వారా హైదరాబాద్‌ను కేవలం కాంక్రీట్ వనంగా కాకుండా, ఒక నివాసయోగ్యమైన మహా నగరంగా మార్చడమే 'హిల్ట్' పాలసీ అంతిమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు.

## హిల్ట్ పాలసీలో లోపాలు సవరించాలి

మొదటి పేజీ తరువాయి

హిల్ట్ పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. జీవో లీక్ కావడంపై ప్రభుత్వంలో ఆందోళన ఉంది. టౌన్‌షిప్‌లు, అపార్ట్‌మెంట్‌లు ఉండాలని జీవో 27లో ఉంది. అతితక్కువ ధరకు భూములు ఇచ్చారు. 22 పారిశ్రామికవాడలను అన్యాక్రాంతం చేస్తున్నారు. ఫార్మాసిటీకోసం రైతుల నుంచి సేకరించిన భూములను ఫోర్త్ సిటీకి ఉపయోగిస్తున్నారు. ఆ భూములపై హైకోర్టు ఆఫిడవిట్ అడిగింది. పరిశ్రమలను మూసివేసేలా ప్రస్తుత పాలసీ ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేసే అధికారం ప్రస్తుత ప్రభుత్వానికి ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలో తప్పులు ఉంటే వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగానీ పరిశ్రమల భూములను రియల్ ఎస్టేట్ భూములుగా మార్చాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ఇది సరికాదన్నారు. భారత రాష్ట్ర సమితికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 43,342 జీవోలు దాచి పెట్టింది. ప్రస్తుత ప్రభుత్వం 19,064 జీవోలు ఇస్తే.. 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయని ఆరోపించారు.

## మహిళను హతమార్చిన గ్యాస్ డెలివరీ బాయ్.. ఆపై ఆత్మహత్య

తిరుపతి (నేరవిభాగం): తిరుపతిలో దారుణం చోటుచేసుకుంది. వివాహేతర సంబంధాన్ని నిరాకరించిన మహిళను హత్య చేసిన ఓ వ్యక్తి.. ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొర్లగుంట మారుతీనగర్‌లో ఈ ఘటన జరిగింది.

తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. రేణిగుంట మండలం గుత్తివారిపల్లికి చెందిన సోమశేఖర్ తిరుపతిలో గ్యాస్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. గతంలో అతనికి వివాహం జరిగింది. భార్యతో విడిపోయి కొర్లగుంటలోని మారుతీనగర్‌లో ఒంటరిగా ఉంటున్నాడు. ఈ క్రమంలో తెలంగాణలో ఖమ్మం జిల్లాకు చెందిన లక్ష్మ.. కొంతకాలం క్రితం తిరుపతిలోని జీవకోనకు వచ్చారు. ఆమె భర్త, కుమారుడితో కలిసి నివాసముంటోంది. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని సమోసా దుకాణంలో పనిచేస్తోంది.

గ్యాస్ డెలివరీ నిమిత్తం అక్కడికి వెళ్లే సోమశేఖర్‌తో లక్ష్మకి పరిచయం ఏర్పడింది. అది వివాహేతర సంబంధంగా మారింది. ఇటీవల ఈ బంధాన్ని ఆమె నిరాకరించింది. దీంతో చివరిగా మాట్లాడదామని ఆమెను సోమవారం తన గదికి పిలిపించుకున్నాడు. అక్కడికి వచ్చిన తర్వాత చాకుతో లక్ష్మ గొంతు కోసి హతమార్చాడు. అనంతరం ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## పేమెంట్ కోటాలో రేవంత్‌కు సీఎం పదవి

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్‌ను ఉరి తీయాలని రేవంత్‌రెడ్డి అంటున్నారు.. దశాబ్దాలుగా ఆంధ్ర పాలకుల ఆధిపత్యం కింద నలిగిపోతున్న తెలంగాణను స్వరాష్ట్రం సాధించినందుకు చంద్రశేఖర్ రావును ఉరి తీస్తారా? నేను మా నాన్న పేరు చెప్పుకొంటానని సీఎం ప్రచారం చేస్తున్నారు.. బరాబర్ చెబుతా.. తెలంగాణ తెచ్చిన వ్యక్తి మా నాన్న. ఆ విషయంలో మీకొచ్చిన సమస్యేంటీ? చరిత్రలో కిరణ్‌కుమార్‌రెడ్డి అనే ముఖ్యమంత్రిని మరిచిపోయినట్లు రేవంత్‌రెడ్డికి ఆ గతి పడుతుంది' అని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, నన్నపునేని నరేందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బస్సులు లేకపోతే సామాన్యులెలా ప్రయాణిస్తారు?:

మొదటి పేజీ తరువాయి

ఈ సమస్యపై ఊహలకు బదులు శాస్త్రీయ ఆధారాలు సమర్పించాలని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ను ఆదేశించింది. బస్సులు, ట్రక్కులు, పంట వ్యర్థాల దహనం తదితర కారణాల వల్ల దిల్లీలో కాలుష్య సమస్య తీవ్రమవుతోందని అధికారులు నివేదికలో పేర్కొనడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కొవిడ్ సమయంలో రైతులు పెద్ద మొత్తంలో పంట వ్యర్థ్యాలను తగలబెట్టినప్పటికీ దిల్లీలో కాలుష్య సమస్య రాలేదని సుప్రీం కోర్టు ప్రస్తావించింది. ప్రస్తుత కాలుష్యానికి పంట వ్యర్థాల దహనం, వాహనాలు మాత్రమే కాకుండా ఇంకా సంక్లిష్టమైన కారణం ఉండొచ్చని అభిప్రాయపడింది. ఈ సమస్యకు గల ప్రధాన కారణాన్ని గుర్తించగలిగారా? అని అధికారులను ప్రశ్నించింది. కాలుష్య సమస్యపై లోతైన విశ్లేషణ చేయాల్సిన అవసరముందని అధికారులకు సూచించింది. ముందుగా కాలుష్యానికి గల ప్రధాన కారణాలను గుర్తించి.. తర్వాత దాన్ని ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన పరిష్కారాలను కనుగొనాలని ఆదేశించింది. కాలుష్య నివారణ చర్యలపై ప్రజల్లోనూ అవగాహన కల్పించాలని సూచించింది

## బ్లోఅవుట్ ప్రమాదం.. సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటి పేజీ తరువాయి

అమరావతి: బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండలో జరిగిన బ్లోఅవుట్ ప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులను ఉన్నతాధికారులు ఆయనకు వివరించారు. గ్యాస్ లీకేజీని అరికట్టేందుకు, ప్రజల రక్షణకు వివిధ విభాగాలు తీసుకుంటున్న చర్యలను హోంమంత్రి అనిత, సీఎస్ విజయానంద్, ఇతర అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతారని.. వారికి ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితి వివరించి అండగా నిలవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమస్య పూర్తిగా తీరే వరకు ఇళ్లు, ఊళ్లు వదిలిన వారు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. మంటల కారణంగా కొబ్బరి చెట్లు కాలిపోయిన వారికి పరిహారం అందించాలని ఆదేశించారు. మంటలను అరికట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన ఏజెన్సీల సాయాన్ని తీసుకోవాలని సూచించారు. అక్కడ సాధారణ పరిస్థితి నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరంగా పూర్తి సహకారం అందించాలని చెప్పారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు జరగకుండా ఓఎన్జీసీ సహా ఇతర భాగస్వామ్య సంస్థలతో త్వరలో సమావేశం నిర్వహించాలని చంద్రబాబు ఆదేశించారు.

## ఇరుసుమండలో అదుపులోకి రాని బ్లోఅవుట్..

మొదటి పేజీ తరువాయి

నర్సాపురం ఓఎన్జీసీ టీమ్స్ రంగంలోకి దిగి.. బావిలో నుంచి ఒత్తిడి తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. నిన్నటితో పోలిస్తే కాస్త తీవ్రత తగ్గిందని, ఘటనా స్థలిలో ఫైర్ ఫైటింగ్ చేస్తున్నామని ఓఎన్జీసీ అధికారులు చెబుతున్నారు. మరో వైపు దిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం.. బ్లో అవుట్ ప్రదేశానికి చేరుకుని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. కూలెంట్ ద్రవం ఉపయోగించి మంటలు అదుపుచేసే యోచనలో ఉన్నట్టు చెప్పారు. వెల్ క్యాపింగ్‌కు ఇంకా పరిస్థితులు అనుకూలించడంలేదు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చాక.. ఘటన ఎలా జరిగింది? ఎవరు బాధ్యులు అనే అంశంపై చర్చించి చర్యలుంటాయని నేతలు చెబుతున్నారు.

## భోగాపురం పూర్తి చేసిన ఘనత బాబుదే

మొదటి పేజీ తరువాయి

వైకాపా పాత్ర ఇక్కడ ఏమీ లేకపోయినా తామే చేసినట్లు చెప్పుకొంటున్నారు. విమానాశ్రయం నిర్మాణాన్ని అడ్డుకుంటామని పార్టీ నేతలు గతంలో వ్యాఖ్యానించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు క్రెడిట్ చంద్రబాబుకే దక్కుతుంది. ఈ ప్రాజెక్టు వేగవంతానికి 2017లోనే స్టీరింగ్ కమిటీ ఏర్పాటైంది. కీలకమైన పర్యావరణ అనుమతులు తీసుకొచ్చాం' అని పట్టాభి వివరించారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత కూటమిదే

మొదటి పేజీ తరువాయి

భోగాపురం ఏయిర్‌పోర్టు వల్ల మంచి జరుగుతుందని.. దీనిని స్వాగతించాలని వైసీపీ నేతలను తాను కోరుతున్నామని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల నీటి ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల వాటా సమస్యలు పరిష్కరించుకోవడానికి ట్రిబ్యునల్స్ ఉన్నాయని గుర్తు చేశారు. బచావత్ ట్రైబునల్ కూడా సమావేశమైందన్నారు. ఏదైనా రాష్ట్రాల్లో నీటి సమస్యలు, అభ్యంతరాలు ఉంటే.. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు చెబుతారని వివరించారు. ఆ సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఏపీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా కొన్ని కొత్త ప్రాజెక్టులను ప్రకటించిందన్నారు. అలాగే పాత ప్రాజెక్టులను పూర్తి చేసుకొని ముందుకు వెళ్తోందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు కెనాల్ పూర్తి చేసి.. కుప్పం వరకు నీళ్ల అందిస్తామని ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ప్రకటించారు. త్వరలోనే పురుషోత్తపట్నం పూర్తి స్థాయి పనులు ప్రారంభమవుతాయని.. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టులన్నీ పూర్తయితే.. ఏపీ సమగ్రాభివృద్ధి శరవేగంగా జరుగుతుందని రాష్ట్ర బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

మొదటి పేజీ తరువాయి




సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ, తెలంగాణ జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత తెలిపారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక బస్సులను నడుపుతామని అన్నారు. ఈ మేరకు స్పెషల్ ఆపరేషన్స్‌పై మహాత్మాగాంధీ బస్టాండ్‌లో పోలీస్, ట్రాఫిక్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బస్సులపై వారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ రాయలసీమ వైపు వెళ్లే బస్సులు ఆరాంఘర్.. ఉత్తర తెలంగాణకు జేబీఎస్.. విజయవాడ, నల్లగొండ, ఖమ్మం ప్రాంతాలకు ఎల్‌బీనగర్ నగర్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు చెప్పారు.

# అనపర్తి లో ఆగిన జన్మభూమి ఎక్స్‌ప్రెస్

- పచ్చ జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ,ఎమ్మెల్యే
- తిరునాళ్ళు తలపించే రీతిలో జనం



**తెలుగు -వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):**
అనపర్తి ప్రాంత ప్రజల చిరకాల వాంఛ జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ హాల్ట్ నెరవేరిందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, జన్మభూమి హాల్ట్ కు కర్మ,కర్త,క్రియ పురందేశ్వరి అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి పరిసర ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు కు మొదటిసారిగా అనపర్తి కి ఇవ్వడం ఆగిన వెంటనే జన జాతరను తలపించే విధంగా రైల్వే స్టేషన్ కు చేరుకున్న కూటమి నేతలు, ప్రయాణికులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. సికింద్రాబాద్ వైపు వెళ్లే జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ఆగగానే రైలు ఇంజన్ ను అలంకరించిన అనంతరం ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ పది రోజుల ముందే అనపర్తిలో సంక్రాంతి జరుపుకుంటున్న భావన కలుగుతుందని అన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి మోడీ, అశ్విని వైష్ణవ్ కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ఆమె అన్నారు. అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తో కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజల ఆశీస్సులు కూడా ఉండాలని పురందేశ్వరి కోరారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంపీ పురందేశ్వరి చెప్పినట్టు పది రోజుల ముందే సంక్రాంతి, వీరుళ్ళమ్మ తల్లి జాతర వచ్చినట్టు ఉందని, ఆనందోత్సవాల మధ్య ఎంపీ చేతుల మీదగా జన్మభూమి ఎక్స్‌ప్రెస్ హాల్ట్ అనపర్తిలో ప్రారంభించుకోవడం జరిగిందని చెప్పారు. ఎంపీ పురందేశ్వరి తో కలిసి ఈ ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అభివృద్ధి, సంక్షమం మేళవించి సుపరిపాలన అందించే దిశగా కృషి చేస్తామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అదేవిధంగా జన్మభూమి ఎక్స్‌ప్రెస్ హాల్ట్ కు కృషి చేసిన ఎంపీ పురందేశ్వరికి అనపర్తి ప్రాంత ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఆయన అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న జన్మభూమి ఎక్స్‌ప్రెస్ హాల్ట్ కు కృషి చేసిన ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు కూటమి నేతలు, అభిమానులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వైజాగ్ రెడ్డి అసోసియేషన్ సభ్యులు, వీరుళ్ళమ్మ ఆటో యూనియన్ సభ్యులు, కూటమి నేతలు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించారు.

# ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్ అరెస్ట్



**హైదరాబాద్:**
ఫాల్కన్ సంస్థ ఎండీ అమర్‌దీప్‌ను తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబయిలో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అమర్‌దీప్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో గల్ఫ్ నుంచి ఆయన ముంబయికి రావడంతో.. ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకుని తెలంగాణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. డిజిటల్ డిపాజిట్ల పేరిట అమర్‌దీప్ రూ.850 కోట్లు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. యాప్ ఆధారిత డిపాజిట్లతో ఫాల్కన్ సంస్థ భారీ కుంభకోణానికి తెరతీసింది.

# కవిత కన్నీటికి విలువ ఎంత?

తెలంగాణ రాజకీయాల్లో కవిత కన్నీరు ఓ సంచలనం అనుకోవచ్చు. రాజీనామా చేసిన ఆమె మండలికి రావాలని అనుకోలేదు. కానీ ప్రత్యేకంగా వచ్చి సమయం తీసుకుని తన బాధ అంతా వెళ్లగక్కారు. ఈ క్రమంలో ఉబికి వస్తున్న కన్నీరును ఆపుకోలేదు. అదే సమయంలో ఆ కన్నీటి సాక్షగా తాను రాజకీయ శక్తిగా తిరిగి వస్తానని చాలెంజ్ చేశారు. కుటుంబంతో అన్ని బంధాలు తెంచుకుంటున్నట్లుగా ప్రకటించారు. ఇప్పుడు కవిత త్యాగానికి, కన్నీటికి ఎంత విలువ ఉంటుంది.. రాజకీయంగా ఈ కన్నీరు ఎంత మేర ఆమెకు ప్రజల మద్దతు లభించేలా చేస్తాయన్నదే ఇప్పుడు కీలక అంశం.



### కవిత ఇక సంపూర్ణంగా స్వతంత్ర నేత

కల్వకుంట్ల కవిత ఇప్పుడు సంపూర్ణంగా స్వతంత్ర నేత. తాను కుటుంబంతో తెగదెంపులు చేసుకుంటున్నట్లుగా ప్రకటించారు . చాలా మందికి ఇప్పుడు కాకపోతే కొద్ది రోజులకైనా కల్వకుంట్ల కుటుంబం అంతా కలసి పోతుందని అనుకుంటూ వస్తున్నారు. అలాంటి అవకాశమే లేదని కవిత తేల్చేశారు. తన సొంత రాజకీయాన్ని ప్రారంభిస్తున్నారు. ఇప్పటి వరకూ ఆమె కేసీఆర్ ను గౌరవించేవారు. ఇప్పుడు రాజకీయంగా ఎదుర్కోవడానికి రెడీ అవుతున్నారు. ఇప్పటికే కేసీఆర్ ఫోటో లేకుండా జాగృతిని నడుపుతున్నారు. ఇక ముందు కేసీఆర్ పేరు కూడా ఉపయోగించుకునే అవకాశం ఉండదు.

### కవిత కన్నీళ్లు ఇక చాలా చోట్ల చూడొచ్చు !

రాజకీయంగా ఉన్నత స్థానానికి ఎదగాలన్న ఆశనో లేకపోతే కుటుంబంలో తనపై చూపిన వివక్షనో.. మరో కారణమో కానీ కవిత బయటకు వచ్చేశారు. ఇక బీఆర్ఎస్ లో ఆమె కలిసే అవకాశం లేదు. సొంత రాజకీయాలు చేయాలని డిసైడయ్యారు. ఇప్పుడు ఆమె బలంగా నిలబడాలంటే ఉండాల్సింది ప్రజల మద్దతు. కవిత తనపై సానుభూతి చూపించాలనేలా పక్కా ప్లాన్ తోనే రంగంలోకి దిగారు. రాజకీయాల్లో సానుభూతిని మించిన అస్త్రం ఉండదు. ఆ అస్త్రాన్ని వ్యూహాత్మకంగా ప్రయోగించారు. కుటుంబంలో ఒంటరిని చేశారని.. బయటకు గెంటేశారని ఆమె కన్నీరు పెట్టుకున్నారు. ఇక ముందు ఆమె చాలా చోట్ల కన్నీరు పెట్టుకునే అవకాశాలు ఉండవచ్చు. అయితే ప్రజలు ఎలా స్పందిస్తారన్నదే కీలకం.

### కవిత ప్రభావం ఎంత పెరిగితే బీఆర్ఎస్‌కు అంత ముప్పు

ఇప్పటికి ఉన్న పరిస్థితిని బట్టి చూస్తే కవిత గెలవకపోచ్చు కానీ.. బీఆర్ఎస్ ను మాత్రం ఖచ్చితంగా ఓడించగలరు. ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో రెండు, మూడు శాతం ఓట్లు చీల్చినా బీఆర్ఎస్ కు జరిగే నష్టం అంచనా వేయడం చాలా కష్టం. పంచాయతీ ఎన్నికలనే తీసుకుంటే ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ చాలా నష్టపోయినట్లుగా స్పష్టంగా కనిపిస్తోంది. రానున్న రోజుల్లో మరింత గడ్డు పరిస్థితి ఎదుర్కోవడం ఖాయమే. కవిత చాలా సీరియస్ గా రాజకీయాలు చేయాలనుకుంటున్నారు. ఆమె రాజకీయాలుఎంత క్లిక్ అయితే.. బీఆర్ఎస్ పార్టీ విజయానికి అంత దూరమవుతూ ఉంటుంది. కవిత తనను అవమానించిన బీఆర్ఎస్ పార్టీపై పగ తీర్చుకోవడం వరకూ స్ప్రస్ అవుతారు. తాను గెలవడం..లేదా కింగ్ మేకర్ అవడం అన్నది మాత్రం ముందు ముందు జరిగే రాజకీయ పరిణామాల బట్టి ఉండవచ్చు.

# స్టార్ హీరోకు సీబీఐ నోటీసులు



కోలీవుడ్ స్టార్ నటుడు, టీవీకే అధినేత విజయ్ కు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ నోటీసులు జారీ చేసింది. కరూర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో ఆయన్ని విచారించాలని భావిస్తోంది. ఈ నెల 12వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. అయితే.. ఢిల్లీలోని కేంద్ర కార్యాలయంలో విజయ్ను సీబీఐ విచారణ జరిపే అవకాశం కనిపిస్తోంది.

# ఏపీ పోలీసులు బావిలోకి దూకి చావండి:



మాజీ మంత్రి రోజా ఏపీ పోలీసులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దేశంలో అట్టడుగు స్థాయిలో ఏపీ పోలీస్ శాఖ ఉందన్నారు. పోలీసులను చూసి అందరూ నవ్వుతున్నారని.. వీరంతా నీళు లేని బావిలోకి దూకి చావాలని కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం నివేదికను చూసి సీఎం చంద్రబాబు, హోంమంత్రి అనిత సిగ్గుపడాలని హాట్ కామెంట్స్ చేశారు.

# విరాసత్ చేయరు - తిప్పి తిప్పి విసిగిస్తారు

» డబ్బులు ఇస్తే తప్పుడు రికార్డులు సృష్టిస్తారు
» భాధితులు ప్రశ్నిస్తే పగబట్టి పనికానీయరు
» తప్పుచేసేది వారే తప్పించు కునేందు ధర్నాలు వారివే
» నాకు హక్కు ఉన్నందుకే అడుగు తున్నా : సత్యం.



**తెలుగు వెలుగు:వికారాబాద్ జిల్లాప్రతినిధి:జనవరిబీ6,**
గతంలో... ప్రస్తుత ప్రభుత్వాలు భూ చిట్టాలను పోటీపడి మార్పులు చేస్తూ సగటు భూ యజమానులకు నరకయాతనకు గురిచేస్తున్నారు. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రసంలో ఓ బాధితుడు కారణం చెప్పారు. పరిష్కారం చేయరు అంటూ... విరాసత్ చేయరు - తిప్పి తిప్పి ఎందుకురా విసిగిస్తారు అంటూ అర్థనగ్నంగా ఆందోళన చేపట్టాడు. తన తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమిలో వారసులుగా ఉన్న వారిని గుర్తించిన తర్వాత తన వాటకు వచ్చిన భూమిని తనకు అమలు చెయ్యాలని చెప్పులరిగేలా తిరిగానని వాపోయాడు. డబ్బులు ఇస్తే తప్పుడు రికార్డులు సృష్టిస్తారు. భాధితులు ప్రశ్నిస్తే పగబట్టి పని కానీయరని ఆరోపించాడు. తప్పు చేసేది వారే తప్పించు కునేందు మా లాంటి సామాన్యులను భలి పశువులను చేసేందుకు ధర్నాలు వారే చేస్తారని వాపోయాడు. తాను తనను తాను శిక్షంచుకుంటే అధికారులను అవమానించినట్లు ప్రచారం చేయడాన్ని తప్పుబట్టాడు.
చౌడాపూర్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట నాకు జరిగిన అన్యాయాన్ని తెలుపెందుకే ఈ అర్థ నగ్నంగా నిరసన తెలిపినట్లు బాధితడు సత్యం తెలిపాడు.తాను హల్చల్ చేసినట్లు కొన్ని పోస్టులు సోసియల్ మీడియాలో పోస్టులు రావడం బాధకల్గిస్తుందని అన్నారు. తన తండ్రి అన్మయ్య నుండి వస్తున్న భూమి ను విరాసత్ కు అప్లై చేసుకున్న తనకు వారసులు అందరికి పంచమని వేడుకున్నానని, విరాసత్ ఫైల్ ను ముందుకు పంపించడం లేదంటూ
అర్ధనగ్నంగా కార్యాలయం ముందు హంగామా చెయ్యడం కాదని, అది మా కుటుంబం అనుభవిస్తున్న భాద అని ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించాడు. మండల తాసిల్దార్ ఈ భూమి వివాదంలో ఉన్నందున విరాసత్ చేయడం సాధ్యం కాదని చెప్పడం సరియైన సమాధానం కాదని, సమస్యకు పరిష్కారం తహసీల్దార్ చేస్తాడని మా గ్రామస్థులు చెప్పారన్నారు.
తన తండ్రి హనుమయ్య కు ముగ్గురు భార్యలు ఉన్నందున ఈ భూమి విరాసత్ చేయడం నేపథ్యంలో ఈ భూమి కుటుంబ వివాదంలో ఉందనడం నిజం కాదని, తండ్రి చనిపోయిన తర్వాత మొదటి భార్య తో పాటు రెండో భార్య ఈశ్వరమ్మ కొడుకుగా తనకు హక్కు ఉందని సత్యం తెలిపాడు.

# ఆహుతులను ఆకట్టుకున్న రాధా మనోహర్ ప్రవచనం

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):**





అనపర్తి శ్రీ శారద సంగీత కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27 వ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, స్వామి వివేకానంద ఎక్సలెన్స్ పురస్కార గ్రహీత, బ్రహ్మశ్రీ రాధా మనోహర్ దాస్ ప్రవచనం జరిగింది. ‹నిత్యజీవితంలో భగవద్గీత ఆచరణ›అనే అంశంపై ప్రవచనం నిర్వహించగా ఆహుతులను విశేషంగా ఆకర్షించింది. భగవద్గీతలో శ్రీకృష్ణుని చెప్పిన విధంగా మనిషి పలాపేక్ష రహితంగా సత్కర్మలు చేయాలని అప్పుడే భగవత్ అనుగ్రహం తప్పక కలుగుతుందని రాధా మనోహర్ దాస్ ప్రవచనంలో వివరించారు. కాగా భగవద్గీత ఆచరణ ప్రవచన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ప్రముఖ నేత్ర వైద్యులు తేతలి సత్యన్నారాయణ రెడ్డి, కార్యక్రమానికి సౌజన్య వహించిన ఎస్ బి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సత్తి బుల్లి స్వామి రెడ్డి అతిథి మండ వెంకటరెడ్డి (శ్రీను) జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సత్తి బుల్లి స్వామి రెడ్డి రాధా మనోహర్ దాస్ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి, డాక్టర్ ఏ ఎస్ ఎన్ మూర్తి, కళా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలు సమాజసేవకు దోహదం చేస్తాయి

## - సత్య సుందర్ హెల్పింగ్ అండ్ ఫౌండేషన్ చైర్మన్ ఠాకూర్ గోపాల్ సింగ్

**తెలుగు వెలుగు, హైదరాబాద్, జనవరి 06:**
ఉచిత వైద్య శిబిరాలు, సమాజ సేవకు ఎంతగానో దోహదం చేస్తాయని సత్య సుందర్ హెల్పింగ్ అండ్ ఫౌండేషన్ చైర్మన్ ఠాకూర్ గోపాల్ సింగ్ పేర్కొన్నారు. బేగంబజార్ లోని సనాతన ధర్మశాల ఆవరణంలో సత్య సుందర్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ ఠాకూర్ గోపాల్ సింగ్ నేతృత్వంలో మెడిసిటీ ఆసుపత్రి సహకారంతో రెండు రోజులపాటు నిర్వహించిన ఉచిత మేగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. వైద్య శిబిరం ముగింపు సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందని అన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా ఒక మంచి ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని ప్రతి ఒక్కరు అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రతి పేదవానికి ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు గత రెండు సంవత్సరాలుగా విజయవంతంగా వైద్య శిబిరాలను నిర్వహించుకుంటూ ముందుకు వెళ్తున్నానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రెండు రోజుల నుంచి ఉదయం నుంచి సాయంత్రం వరకు, మొత్తం రోజు 2,000, మందికి పైగా, రోగులకు చికిత్సలు, అవసరమైన వారికి, మందులను ఉచితంగా అందజేశామన్నారు, ఈ వైద్య శిబిరానికి గోషామయిల్ నియోజకవర్గ నుండే గాక జియాగూడ, పటాన్ చెరువు, పాతబస్తీ, దళిత ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున రోగులు తరలివచ్చారు. ఈసారి గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో క్యాన్సర్స్ స్కానింగ్, పెట్ స్కానింగ్, నిర్వహించామన్నారు, ఈ కార్యక్రమంలో మెడిసిటీ ఆసుపత్రి సీఈవో ఈనీష్, రాజ్ పురోహిత్, సత్య సుందర్ హెల్పింగ్ అండ్ ఫౌండేషన్, ప్రతినిధులు, ఇందర్ పాల్ సింగ్, సందీప్ సింగ్, ఆకాష్ సింగ్, విశాల్ సింగ్, కుశాల్ సింగ్, తివారి సింగ్, సురేష్, మహేష్ గౌడ్, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





# న్నర్ రింగ్ రోడ్డు, స్మార్ట్ సిటీ, రైల్వే బ్రిడ్జి

## నేటినుంచి అమరావతి భూసేకరణ: నారాయణ

రాజధాని అమరావతిలో ఇన్నర్ రింగ్ రోడ్డు, స్మార్ట్ సిటీ, రైల్వే బ్రిడ్జి కోసం నేటి నుంచి భూ సమీకరణ చేపడుతున్నామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఎంద్రాయి, వడ్డమాను నుంచి రెండో దశ భూసమీకరణ చేపడతామని వెల్లడించారు. సీఆర్డీఏలో కొత్తగా 754 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపినట్లు మంత్రి వివరించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డిప్యుటేషన్ ప్రాతిపదికన వీటిని భర్తీ చేస్తామని తెలిపారు. ఏడుగురు మైనర్లకు ఫించను ఇచ్చేందుకు అథారిటీ అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు లేని అనాథలకు నిబంధనలు సడలించి ఫించను మంజూరుకు ఆమోదించినట్లు తెలిపారు. రైతులు చెప్పిన.. రోడ్ హిట్ సమస్య పరిష్కరించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. 112 ఫిర్యాదులు రోడ్డు సూల సమస్యకు సంబంధించి ఉన్నాయని వివరించారు. కృష్ణా నదిలో ఎకరా స్థలంలో మెరీనా ఏర్పాటుకు సీఆర్డీఏ ఆమోదించినట్టు స్పష్టం చేశారు. సీడ్ యాక్సిస్ రోడ్డుపై నాలుగున్నర ఎకరాల భూ సేకరణకు నోటిఫికేషన్ ఇస్తున్నామన్నారు. సమీకరించిన భూముల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందని మంత్రి తెలిపారు.

# మున్సిపల్ పట్టణాల్లో మురికి చెత్త శుభ్రం కావాలంటే

# - స్వార్థ రాజకీయ పార్టీలను తరిమీ వేయండి

» కాంగ్రెస్, బిఆర్ఎస్ దొందు-దొందే కంపు కొడుతున్న వీదులు

» అటల్ జీ అమృత్ జల్ నిధులు 12 కోట్లు హంపట్

» బీజేపీ ని గెలిపిస్తే నిస్వార్థం గా అభివృద్ధికి బాటలు

» వికారాబాద్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**తెలుగు వెలుగు: వికారాబాద్, ప్రతినిధి: జనవరి, 6బీ**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ పట్టణాల్లో మురికి నీరు కాల్వలు శుభ్రం చేయడటం, చెత్త, చెదారం లేకుండా నిత్యం పట్టణ వీధులన్ని అద్దంలాగా ఉండాలంటే బీజేపీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకోవాలని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం వికారాబాద్ పట్టణంలో అమ్మ ల్యాబ్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయిపల్లి. మాధవి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోని మున్సిపల్ పట్టణాల్లో మురికి చెత్త గత 12 సంవత్సరాల నుండి పేరుకు పోవడానికి కారణం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులే నని ఆరోపించారు. అన్ని పట్టణాలు శుభ్రం ఉండాలంటే - స్వార్థ రాజకీయ పార్టీలను తరీమే యండని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ దొందు-దొందే కంపు కొడుతున్న తెలంగాణ మున్సిపల్ పట్టణాల వీదులు శుభ్రంగా ఉంచేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం స్వచ్ఛభారత్ నిధులు కేటాయించిందని ఈ నిధులను దారిమల్లించి, ఉపయోగం లేని పనులు చెప్పటానికి వాడుకున్నారని, మున్సిపల్ కార్మికులకు జీతభత్యాలు సక్రమంగా ఇవ్వడం లేదని ఈ శాఖను నిర్వీర్యం చేశారాణి మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ని గెలిపిస్తే నిస్వార్థం గా అభివృద్ధికి బాటలు వేస్తామని తెలిపారు.

వికారాబాద్ జిల్లా పరిధిలో పరిగి, కొడంగల్, తాండూర్, జిల్లా కేంద్రాలు అన్ని రంగాల్లో వృద్ధిలోకి రావాలంటే బీజేపీ తోనే సాధ్యం అని చెప్పుకొచ్చారు.

**రోడ్ల మరమ్మత్తులు:-**
వికారాబాద్ జిల్లాలో అనేక రోడ్లు పాడై ఉండటంతో ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కేరెల్లి నుండి అనంతగిరి కకొండ మీదుగా పట్టణం వరకు రోడ్ల మరమ్మత్తు పనులు తక్షణం ప్రారంభించాలని,

వ్యవసాయ మార్కెట్ పనుల పూర్తి:-
పాత ప్రభుత్వం ప్రారంభించిన కొత్త వ్యవసాయ మార్కెట్ నిర్మాణం ఎందుకు నిలిచిందని, రైతుల సౌకర్యార్థం వెంటనే పూర్తిచే యాలని, రైతు బజార్ లో కూరగాయలు విక్రయించుటకు రైతులకు స్థలము సరిపోవడం లేదు,

ప్రభుత్వ ఆసుపత్రిలో లిఫ్ట్ ఏర్పాటు:-
కొత్తగా నిర్మించిన ఆసుపత్రిలో లిఫ్ట్ లేకపోవడం వలన రోగులు, వృద్ధులు కష్టాలు పడుతున్నారు. వెంటనే లిఫ్ట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టండని సూచించారు.

గ్రౌండ్ / మినీ స్టేడియం ఏర్పాటు:-
పట్టణంలో మిని క్రీడా మైదానం లేకపోవడం వలన విద్యార్థులు, యువత క్రీడల్లో పాల్గొనలేక పోతున్నారు. మినీ స్టేడియం ఏర్పాటు ప్రభుత్వం చేపట్టాలని,

బ్లాక్ గ్రౌండ్ అభివృద్ధి:-
బ్లాక్ ఆఫీస్ గ్రౌండ్‌లో గడ్డి పెరిగి పాములు సంచరిస్తున్నాయి, వాకింగ్ ట్రాక్‌లో వర్షకాలంలో నీరు నిలుస్తోంది. మంచి వాకింగ్ ట్రాక్, మల, మూత్రశాలలు, పిల్లల ఆట వస్తువులు ఏర్పాటు చేయందని,

**లైబ్రరీ సదుపాయాల మెరుగుదల:-**
విద్యార్థుల సౌకర్యార్థం లైబ్రరీలో కొత్త కుర్చీలు, బల్లలు, పుస్తకాలు,

పండ్లు, పూల మార్కెట్:-
పండ్ల వ్యాపారులు రోడ్లపై వ్యాపారం చేయడం వలన ట్రాఫిక్ సమస్యలు, ఏర్పడుతున్నాయని, ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విక్రయాలకు ప్రత్యేక మార్కెట్ స్థలం కేటాయించి తరలించాలని కోరారు. ట్రాఫిక్ వ్యవస్థ మెరుగుదల:-
సరైన ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థ లేక పోవడంతో పట్టణంలో ఇరుకు రోడ్లతో తీవ్రమైన రద్దీ ఏర్పడుతోంది, రోడ్లు విస్తరించి, కూడల్ల వద్ద ఆధునిక ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టం ఏర్పాటు కు ప్రతిపదించాలని.

**పార్కులలో ఆట సదుపాయాలు:-**
అన్ని కాలనీల పార్కులలో పిల్లలకు ఆడుకునే ఆట వస్తువులు, వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు.

ప్రజా మరుగుదొడ్లు:-
పట్టణంలో వ్యాపార సముదయాలు, మార్కెట్స్ నందు ప్రధాన చౌరస్తాల్లో తగినన్ని ప్రజా మరుగుదొడ్లు లేకపోవడం వలన బహిరంగ విసర్జన జరుగుతోంది. కొత్త మరుగుదొడ్లు ఏర్పాటు చేయాండన్నారు.

**పశువుల సంత ప్రదేశం మార్పు:-**
రోడ్లపై పశువుల సంత జరగడం వలన ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. దీనికి ప్రత్యేక ప్రదేశం ఏర్పాటు.

**మురుగునీటి వ్యవస్థ:-**
సరైన డ్రైనేజీ లేక రోడ్లపైకి మురుగు నీరు రావడం జరుగుతోంది. దీని పరిష్కారానికి శాశ్వత చర్యలు సైడ్ మురికి కాల్వలు నిర్మించండి.

**విశాల రోడ్ల నిర్మాణం:-**
వికారాబాద్ నుండి అన్ని వైపులకు వెళ్లే రోడ్లు వెడల్పు తక్కువగా ఉండడం వలన అభివృద్ధికి ఆటంకం కలుగుతోంది. విశాలమైన రహదారులు నిర్మించాలి.

**దోమల నివారణ చర్యలు:-**
చెత్త చెదారం పేరుకుపోయి దోమల బెడదా కు మందు పాగింగ్ పొగలు వేసే కార్యక్రమం చాలా రోజులుగా లేదు. ప్రజా ఆరోగ్య రక్షణార్థం వెంటనే చర్యలు కావాలి.

**రైల్వే ఫ్లైఓవర్ పనులు:-**
హైదరాబాద్ రోడ్డుపై ఉన్న ఫ్లైఓవర్ పనులు చాలా నెమ్మదిగా సాగుతున్నాయి. అధికారులు పర్యవేక్షణ చేసి స్పీడ్ పెంచి, ప్రమాదాలు నీవరించాలని.

**ఔటర్ రింగ్ రోడ్:-**
జిల్లా కేంద్రం కావడంతో ట్రాఫిక్ పెరిగింది. భారీ వాహనాలు పట్టణంలోకి రావడం వలన ట్రాఫిక్ సమస్యలు తేలేత్తుతున్నాయి, ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం అవసరం.

ఎంఎంటీఎస్ విస్తరణ:-
హైదరాబాద్ ఎంఎంటీఎస్ సేవలను వికారాబాద్ వరకు విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలి. ఇది వేలాది మంది ప్రజలకు ప్రయోజనం కలిగిస్తుంది.

అమృతంజల స్కీం నిధుల దుర్వినియోగము:-
కేంద్ర ప్రభుత్వం కేటాయించిన అటల్ జీ అమృత జలం నిధులు 12 కోట్లను, మున్సిపల్ యంత్రాంగం పనులు చేపట్టకుండా దుర్వినియోగం చేశారాని, నిందించారు. ఈ నిధుల దుర్వినియోగం పై సమాచార చట్టం ద్వారా ప్రశ్నిస్తామని దోషలను వదిలి పెట్టమని హెచ్చరించారు.

టూరిజం డిపార్ట్మెంట్ కింద కేటాయించబడ్డ 100 కోట్ల నిధులు దుర్వినియోగం జరిగాయని, ప్రజా ధనాన్ని కొల్లగొట్టిన వారిని ప్రజాక్షత్రంలో దోషులుగా నిలబెట్టడం, శిక్షలు పడేవరకు వదలమన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తమకు పట్టం కడితే ఆక్రమణకు గురవుతున్న పార్కులు అన్ని స్వాధీనం చేసుకొని పచ్చదనం, పరిశుభ్రత, ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ మతపరమైన వివక్షతో హిందువుల గణేష్ మండపాల షెడ్లను కోల్పుతున్నన్నాడని, ఇంద్రారెడ్డి పార్క్ బిటిఎస్ లో ఈ సంఘటన ఇటీవలే జరిగిందని, పోలీస్ టౌన్ షిఫ్ కాలనిలో ఒక్క క్రిస్టియన్ కుటుంభం లేకున్నా మతపెద్దలతో పెద్దమొత్తంలో లంచం తీసుకొని అనుమతులు ఇవ్వకుండానే దగ్గరుండు అక్రమంగా కడుతున్న చర్చిలకు వెన్నుదన్ను అందించడానికి ఈ విషయం ఆ శాఖ పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు.

వ్యవసాయ మార్కెట్ బిల్డింగులు, చెస్ వసూలు నిధుల అవకతవకలు జరిగాయని, డూప్లికేట్ రషీదులు, నోటిమాటగా అనుమతులు ఇచ్చి అక్రమాలకు పాల్పడారని అన్నారు.

గత పది సంవత్సరాల లో వికారాబాద్ పట్టణ ముఖ చిత్రము ఏ మాత్రం మారలేదు. జిల్లాలో బిజాపూర్ జాతీయ రహదారి వెళ్లే పరిగి, కొడంగల్, నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్, బైంసా, సిరిసిల్ల, సిద్దిపేట, గద్వాల్, వనపర్తి ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పట్టణాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. దీనికి కారణం కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు అన్నారు. ఎప్పటి నుండో ప్రజలు అభ్యర్థన చేస్తున్న కూడా సమస్యల్ని పట్టించుకోకుండా కేవలం అధికారంలో ఉంటూ తమ ఆస్తులను పెంచుకుంటున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులకు బుద్ధి చెప్పాలని, ఆ నాయకత్వాలను పక్కకు పెట్టి భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల ను గెలిపించి, మున్సిపల్ చైర్మన్ పదవి చేపట్టే విధంగా ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. మాధవి, ఉపాధ్యక్షులు ప్యాట శంకర్, జి. శివరాజ్, మోహన్ రెడ్డి, రఘవెందర్, గొడుగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్నా చేపట్టిన మహిళలు

- సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్న ఆర్డీవో

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):**
అనపర్తి మండలం మహేంద్రవాడ తోటలో రైస్ మిల్లుల ద్వారా వెలువడుతున్న నల్ల బూడిద తో ఆరోగ్యకర సమస్యలు ఎదుర్కోవడంతో పాటు గాలికి ఇంట్లోకి ఎగిరి వచ్చి తినే ఆహార పదార్థాల్లో కూడా నల్ల బూడిద పడుతుందంటూ మహిళలు ధర్నాకు దిగారు. మంగళవారం దీంతో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ కావడంతో విషయం తెలుసుకున్న ఆర్డిఓ నాయక్ వెంటనే స్పందించి ధర్నా చేస్తున్న మహిళలతో మాట్లాడారు. రాయవరం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన నిమిత్తం రాయవరం రావడం జరిగిందని ధర్నా విషయం తెలిసి ఇక్కడికి వచ్చినట్లు మహిళలకు తెలిపారు. సమస్య కలెక్టర్ దృష్టికి తీస్తుల్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్డిఓ హామీ ఇవ్వడంతో మహిళలు ధర్నా విరమించారు.





## రాజ్యమేలుతున్న అక్రమ మైనింగ్ మాఫియా: సత్తి సూర్యనారాయణ రెడ్డి

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):**



అనపర్తి నియోజకవర్గం లో అక్రమ మైనింగ్ మాఫియా రాజ్యమేలుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అండదండలతో అనుచరులు యదేచ్ఛగా అక్రమ మైనింగ్ కి పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆరోపించారు. ఇప్పటికే బిక్కవోలు మండలం రంగాపురం, బిక్కవోలు, రంగంపేట మండలం నల్లమిల్లి పరిధిలో అక్రమంగా మట్టిని తరలించారని తాజాగా పాత వీరంపాలెం అల్లిమెట్ట ప్రాంతంలో అక్రమ మైనింగ్ కు తెర తీశారని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. ఇంత జరుగుతున్నా రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి కి అవినీతి కనిపించడం లేదా లేక ముడుపులు అందుతున్నాయా అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిని ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీస్తుల్లేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## హైకోర్టును ఆశ్రయించిన రకుల్ సోదరుడు

ప్రముఖ నటి సోదరుడు అమన్ ప్రీత్‌సింగ్ హైకోర్టును ఆశ్రయించాడు. మాసబ్ ట్యాంక్ పోలీసు స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని పిటిషన్ వేశాడు. డ్రగ్స్ కేసులో అమన్‌ప్రీత్‌పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మాదకద్రవ్యాల విక్రేతల నుంచి డ్రగ్స్‌ను కొనుగోలు చేసినట్లు కేసు నమోదైంది. అప్పటి నుంచి అమన్ పరారీలో ఉన్నాడు. ఈ కేసులో తదుపరి
దర్యాప్తు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టులో పిటిషన్ వేశాడు. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 9వ తేదీకి వాయిదా వేసింది.

## అమిత్ షా టేకప్ చేశారు.. విజయ్ పొత్తు తప్పించుకోలేరు !

తమిళనాడులో అమిత్ షా పర్యటించారు. ఆ తర్వాత విజయ్ .. బీజేపీతో పొత్తులు పెట్టుకోక తప్పదని సంకేతాలు వచ్చాయి. బీజేపీ సిద్ధాంతపరమైన శత్రువు అని విజయ్ చెబుతున్నా.. ఆయన కన్నా రాజకీయ చాణక్యం అమిత్ షాకు ఎక్కువే. ఆ విషయంపై ఇప్పుడు తమిళనాడులో జరుగుతున్న పొత్తుల చర్చలే నిరూపిస్తున్నాయి.

**విజయ్ కలసి రావాల్సిందేనని అమిత్ షా సంకేతాలు**

తమిళనాడులో దశాబ్దాలుగా పాతుకుపోయిన ద్రావిడ రాజకీయాలకు చెక్ పెట్టాలని చూస్తున్న బీజేపీకి, విజయ్ రూపంలో ఒక బలమైన ఆకర్షణీయమైన శక్తి కనిపిస్తోంది. అమిత్ షా పర్యటన సందర్భంగా రాష్ట్ర బీజేపీ నేతలకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎన్డీయే కూటమిని విస్తరించాలని సూచించారు. విజయ్ పార్టీతో పొత్తు పెట్టుకోవడం ద్వారా యువత ఓట్లను భారీగా కొల్లగొట్టవచ్చని, తద్వారా డీఎంకే పట్టున్న ప్రాంతాల్లో చొచ్చుకుపోవచ్చని బీజేపీ వ్యూహంగా కనిపిస్తోంది.



**మెల్లగా మెత్తబడుతున్న విజయ్**

విజయ్ తన పార్టీ సిద్ధాంతాలను ప్రకటిస్తూ అటు బీజేపీని, ఇటు డీఎంకేను ఇద్దరినీ విమర్శించినప్పటికీ, రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరన్నది బహిరంగ రహస్యం. ప్రస్తుతం అమిత్ షా పర్యటన తర్వాత బీజేపీ అధిష్టానం విజయ్ టీంతో టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం. అయితే, విజయ్ తన పార్టీ స్వతంత్రతను కాపాడుకోవాలని చూస్తున్నారు. ఒకవేళ పొత్తు కుదిరితే, అది కేవలం సీట్ల సర్దుబాటు వరకే పరిమితమవుతుందా లేక అధికారం పంచుకునే స్థాయికి వెళ్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. బీజేపీతో పొత్తు వల్ల విజయ్ పార్టీకి జాతీయ స్థాయిలో మద్దతు లభిస్తుంది, కానీ తమిళనాడులోని ద్రవిడ సెంటిమెంట్ వల్ల మైనారిటీ , సెక్యులర్ ఓట్లు దూరమయ్యే ప్రమాదం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే విజయ్ ఇప్పటి వరకు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. కానీ, అమిత్ షా వ్యూహాలు ఎప్పుడూ అనూహ్యంగా ఉంటాయని చెబుతున్నారు.

**రెండు కూటముల మధ్య పోరే**

అమిత్ షా పర్యటన తమిళనాడులో పొత్తుల గందరగోళానికి తెర దించే దిశగా సాగిందని అనుకోవచ్చు. పొత్తులకు వస్తే విజయ్ నే ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించినా ఆశ్చర్యం ఉండదని భావిస్తున్నారు. బీజేపీ మాత్రం ఈసారి విజయ్‌ను వదులుకోకూడదనే పట్టుదలతో ఉన్నట్లు స్పష్టమవుతోంది. రానున్న రోజుల్లో ఢిల్లీ పెద్దలతో విజయ్ భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయన్న వార్తలు ఈ చర్చను మరింత బలపరుస్తున్నాయి. బీజేపీ ప్రేమిస్తే.. తాను ప్రేమించకుండా ఉండలేనన్న వాస్తవాన్ని విజయ్ త్వరగానే గ్రహించారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## ఔరంగాజేబ్ కూల్చివేసిన గుడి పునర్నిర్మాణం

- ధ్వంసం ఐయినా ప్రతి దేవాలాయాన్ని పునర్నిర్మిస్తాము
- దేవాలయాల పరిరక్షణ ఉద్యమ సందానకర్త చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సి.ఎస్. రంగరాజన్




**తెలుగు వెలుగు: వికారాబాద్, ప్రతినిధి:జనవరిబీ6,**
ముస్లిమ్, అంగ్లేయుల పరిపాలనలో దేవాలయాలను దోచుకొని, కూల్చివేసిన ప్రతి గుడిని ఒక్కొక్కటిగా అన్నింటిని పునర్నిర్మిస్తామని దేవాలయాల పరిరక్షణ ఉద్యమ సందానకర్త చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సి.ఎస్. రంగరాజన్ ప్రకటించారు. మంగళవారం మొత్కుపల్లి చెన్నకేశవ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశంలో దేవాలయాల పరిరక్షణ అందరి బాధ్యత అని, సనాతన ధర్మ రక్షణకు ఇది అత్యంత అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర దేవాలయాల అర్చకుల సంఘం అధ్యక్షుడు, తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ రాష్ట్రంలోని ప్రతి గుడిని సంరక్షించడం కోసం పర్యటిస్తానని, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం మోత్కుపల్లి గ్రామంలోని శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన శ్రీ చెన్నకేశవ దేవాలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగరాజన్ మాట్లాడుతూ, మోత్కుపల్లి గ్రామంలో నవాబుల కాలంలో మోత్కుపల్లి గ్రామంలో ఉన్న చెన్నకేశవ దేవాలయాన్ని ఔరంగా జేబ్ ధ్వంసం చేసిన దానిని ప్రస్తుతం అభివృద్ధి పునర్నిర్మించిన భక్తులకు దర్శనానికి కృషి చేయడం మోత్కుపల్లి సర్పంచ్ సంపూర్ణ రామాను ఆయన అభినందించారు. చెన్నకేశవ దేవాలయ అభివృద్ధి పనులు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, నూతన సర్పంచ్ సంపూర్ణ రాములు, వారు తిరుప్పాన్ ఆల్వార్ అమ్మల్ సమాజానికి ఎస్సి/ఎస్టీ కులానికి చెందినవారు, గెలుపొందిన రెండో రోజే దేవాలయ అభివృద్ధి పనులు ప్రారంభించడం అభినందనీయమన్నారు.

ఈ నెల 14, 15 తేదీలలో జరగనున్న చెన్నకేశవ స్వామి ఉత్సవాలకు ఆలయాన్ని అంగరంగ వైభవంగా సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఆలయ పునర్నిర్మాణం తో పాటు ఉత్సవ ఏర్పాట్లు వేగవంతంగా కొనసాగు తున్నాయని పేర్కొన్నారు.

1936 వరకు అణగారిన వర్గాలకు దేవాలయ ప్రవేశం లేకపోయిన పరిస్థితులను గుర్తు చేస్తూ, అలాంటి సామాజిక నేపథ్యం నుంచి వచ్చిన సర్పంచ్ సంపూర్ణ రాములు దేవాలయ అభివృద్ధికి ముందడుగు వేయడం సామాజిక సమానత్వానికి, సనాతన ధర్మ విలువలకు నిదర్శనమని రంగరాజన్ అన్నారు. గతంలో నవాబుల కాలంలో ఔరంగజేబు ఈ దేవాలయాన్ని కూల్చివేయగా, గ్రామ ప్రజలు అప్పటి ముఖ్యమంత్రి టి. అంజయ్య ఆధ్వర్యంలో ఆలయాన్ని తిరిగి నిర్మించారని తెలిపారు. అప్పటి నుంచి ఈ దేవాలయం భక్తులకు నిరంతరం దర్శన భాగ్యాన్ని కల్పిస్తోందన్నారు. గ్రామస్తులందరూ ఏకమై దేవాలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని పేర్కొంటూ, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలను, సర్పంచ్ సంపూర్ణ రాములను రంగరాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
బుధవారం జనవరి 7, 2026

# కేంద్ర బడ్జెట్ 2026 తేదీపై సందిగ్ధత.. ఫిబ్రవరి 1న ప్రవేశపెడతారా?

» 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై నెలకొన్న గందరగోళం
» ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో తేదీ మార్పుపై చర్చ
» గతంలోనూ వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భాలు
» తుది నిర్ణయం పార్లమెంటరీ వ్యవహారాల కమిటీదేనని వెల్లడి



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆసక్తికర చర్చ జరుగుతోంది. 2017 నుంచి ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం సంప్రదాయంగా వస్తోంది. అయితే 2026లో ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో బడ్జెట్ ప్రవేశపెట్టే తేదీ మారుతుందా? లేదా? అనే దానిపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం బడ్జెట్‌ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్టవచ్చని కొన్ని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

**వారాంతంలో బడ్జెట్ కొత్తేమీ కాదు**

బడ్జెట్‌ను వారాంతంలో ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలాంటి సందర్భాలు ఉన్నాయి. 2025లో బడ్జెట్‌ను శనివారం నాడు ప్రవేశపెట్టారు. అంతకుముందు దివంగత ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 2015 ఫిబ్రవరి 28 (శనివారం), 2016 ఫిబ్రవరి 28 (ఆదివారం) తేదీల్లో బడ్జెట్‌ను సమర్పించారు. పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం నాడు కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దీనిపై పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ సరైన సమయంలో తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.

**ఫిబ్రవరి 1 తేదీ ఎందుకంత ముఖ్యం?**

2017కు ముందు కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరి పనిదినాన ప్రవేశపెట్టేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద ప్రక్రియ ఆలస్యమయ్యేది. కొత్త ఆర్థిక సంవత్సరం (ఏప్రిల్ 1) ప్రారంభమైన తర్వాత కూడా కొన్ని నెలల పాటు బడ్జెట్ ఆమోదం పొందకపోయేది. ఈ సమయంలో ప్రభుత్వ ఖర్చుల కోసం పార్లమెంట్ ఃఓట్ ఆన్ అకౌంట్ః ను ఆమోదించాల్సి వచ్చేది. ఈ జాప్యాన్ని నివారించడానికి 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద ప్రక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది.

గతంలో ఆదివారాల్లో పార్లమెంట్ సమావేశమైన సందర్భాలు కూడా ఉన్నాయి. కోవిడ్–19 సమయంలో, అలాగే పార్లమెంట్ తొలి సమావేశం 60వ వార్షికోత్సవం సందర్భంగా 2012లో ఆదివారం నాడు సభ జరిగింది. ఈ నేపథ్యంలో 2026 బడ్జెట్ తేదీపై ప్రభుత్వం సంప్రదాయం, సౌలభ్యం మధ్య సమన్వయం సాధిస్తూ త్వరలోనే తుది నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

# సాహితీ ఇన్ ఫ్రా మోసం రూ. 3 వేల కోట్లు !



తక్కువ ధరకే ప్లాట్లు, ఫ్లాట్లు ఇస్తామంటూ ప్రీ–లాంచ్ ఆఫర్ల పేరుతో వేల మందిని నట్టేట ముంచిన సాహితీ ఇన్‌ఫ్రా కుంభకోణంలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ స్కామ్ విలువ ఏకంగా రూ. 3,000 కోట్లు ఉంటుందని సీసీఎస్ పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. నాలుగేళ్ల సుదీర్ఘ దర్యాప్తు తర్వాత, పోలీసులు ఈ కేసులో కీలకమైన ఛార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు.
సాహితీ ఇన్‌ఫ్రా అధినేత లక్ష్మనారాయణ , అతని బృందం ఏ విధమైన అనుమతులు లేకుండానే అమీన్‌పూర్ వంటి ప్రాంతాల్లో భారీ ప్రాజెక్టులను ప్రకటించారు. ప్రీ–లాంచ్ ఆఫర్ పేరుతో మార్కెట్ ధర కంటే తక్కువకే ఇస్తామని నమ్మించి మధ్యతరగతి ప్రజల నుంచి వందల కోట్లు వసూలు చేశారు. కానీ ఇళ్లు కట్టలేదు. ఇప్పటివరకు ఈ సంస్థపై 64 కేసులు నమోదు కాగా, వాటన్నింటిపై సీసీఎస్ ప్రత్యేక బృందాలు విచారణ జరుపుతున్నాయి.

తాజా ఛార్జ్‌షీట్‌లో ప్రధానంగా అమీన్‌పూర్‌లోని శర్వాణి ఎలైట్ ప్రాజెక్టుపై పోలీసులు దృష్టి సారించారు. ఈ ఒక్క ప్రాజెక్టుకు సంబంధించి 17 కేసులు నమోదు కాగా, వీటిపైనే ఇప్పుడు ఛార్జ్‌షీట్ దాఖలైంది. ఈ ప్రాజెక్టు పేరుతో దాదాపు రూ. 500 కోట్లకు పైగా వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. బాధితులకు ప్లాట్లు ఇవ్వకపోగా, ఆ డబ్బును లక్ష్మనారాయణ తన సొంత ప్రయోజనాల కోసం, విలాసాల కోసం మళ్లించినట్లు ఆధారాలు సేకరించారు. ఈ కుంభకోణంలో కేవలం లక్ష్మనారాయణ మాత్రమే కాకుండా, మొత్తం 13 మందిని నిందితులుగా పోలీసులు చేర్చారు. సంస్థ డైరెక్టర్లు, కీలక ప్రతినిధులు ఈ మోసంలో భాగస్వాములైనట్లు అభియోగాలు నమోదయ్యాయి. అనుమతులు లేని భూములను చూపించి, నకిలీ బ్రోచర్లు సృష్టించి ప్రజలను ఏ విధంగా వంచించారో పోలీసులు ఈ ఛార్జ్‌షీట్‌లో వివరించారు.

నాలుగేళ్లుగా తమ సొమ్ము కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న బాధితులకు ఈ ఛార్జ్‌షీట్ కొంత ఉపశమనం కలిగించే అంశమే. వసూలు చేసిన సొమ్మును రికవరీ చేయడం, నిందితుల ఆస్తులను అటాచ్ చేయడంపై పోలీసులు దృష్టి సారించారు. నిందితులకు కఠిన శిక్ష పడేలా పక్కా సాక్ష్యధారాలను కోర్టుకు సమర్పించినట్లు సీసీఎస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాధితుల సొమ్ము వెనక్కి ఇప్పిస్తేనే వారికి న్యాయం జరిగినట్లవుతుంది.

# పరకామణి కేసులో కీలక పరిణామం.. పోలీసులపై క్రిమినల్ చర్యలకు హైకోర్టు ఆదేశం

**– పరకామణి కేసులో పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశం**
**– దర్యాప్తును ముందుకు తీసుళ్లాలని సీఐడీ, ఏసీబీకి హైకోర్టు సూచన**
**– నిందితులతో పోలీసులు చేతులు కలిపారని సీఐడీ నివేదికలో వెల్లడి**
**– తదుపరి విచారణను ఈ నెలఅబశ్రీశ్రీ 8వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం**




ఏపీలో తీవ్ర చర్చనీయాంశమైన పరకామణి కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుతో సంబంధం ఉన్న పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసు దర్యాప్తును వేగంగా ముందుకు తీసుళ్లాలని సీఐడీ, ఏసీబీ సంస్థలను ఆదేశించింది.

ఇవాళఅబశ్రీశ్రీ ఈ కేసుపై విచారణ సందర్భంగా నిందితులతో కొందరు పోలీసులు చేతులు కలిపినట్లు సీఐడీ సమర్పించిన నివేదికలో స్పష్టంగా ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో వారిపై శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ చర్యలు కూడా అవసరమని అభిప్రాయపడింది. చోరీ ఘటన మినహా, దర్యాప్తులో తేలిన ఇతర అంశాలపై సీఐడీ, ఏసీబీ విచారణ కొనసాగించవచ్చని న్యాయస్థానం వెసులుబాటు కల్పించింది.
ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి సీఐ జగన్ మోహన్ రెడ్డి, టూటౌన్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ లక్ష్మ రెడ్డిలను ఇప్పటికే వీఆర్‌కు పంపిన విషయం తెలిసిందే. తాజా ఆదేశాలతో వీరిపై సీఐడీ క్రిమినల్ కేసు నమోదు చేసే అవకాశం ఉంది. మరోవైపు పత్రాలు తారుమారు చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వన్‌టౌన్ సీఐ విజయ్‌కుమార్‌పై కూడా కేసు నమోదవుతుందా? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.
కౌంటింగ్ ఏర్పాట్లపై సూచనలు ఇవ్వాలని కూడా కోర్టు ఇదే విచారణలో సూచించింది. అనంతరం తదుపరి విచారణను ఈ నెలఅబశ్రీశ్రీ 8వ తేదీకి వాయిదా వేసింది.

# బీఆర్ఎస్ దూకుడే కవిత బలం !




బీఆర్ఎస్ పార్టీకి ఇప్పుడు ఎమ్మెల్సీ కవిత వ్యవహారం ఒక క్లిష్టమైన సవాలుగా మారింది. ఆమెను డీల్ చేసే విషయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా, అది పార్టీ మనుగడకే ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. కవిత విషయంలోఇతర పార్టీ నేతలతో వ్యవహరించినట్లుగా వ్యవహరిస్తే మొదటికే మోసం వస్తుంది. మీడియా, సోషల్ మీడియాలో ఆమెను టార్గెట్ చేయడం కవితకే కలసి వస్తోంది. అది పార్టీకి క్షేత్రస్థాయిలో మేలు చేయడం కంటే నష్టమే ఎక్కువ చేకూర్చేలా కనిపిస్తోంది.

**కవిత విషయంలో పక్కా రాజకీయం అవసరం**

కవితను హ్యాండిల్ విత్ కేర్.. ఎంత నిర్లక్ష్యంగా డీల్ చేస్తే.. అంత ఘోరంగా మారుతుంది బీఆర్ఎస్ పరిస్థితి. భారత రాష్ట్ర సమితికి కవిత నుంచి పెను ముప్పు పొంచి ఉంది. ఆమెతో వ్యవహరించాల్సిన తీరులోతేడా వస్తే బీఆర్ఎస్ పై సొంత క్యాడర్ లోనే వ్యతిరేకత పెరుగుతుంది. మీడియా, సోషల్ మీడియాలో నిందలు, ఆరోపణలు, తిట్ల ద్వారా కవిత అనుకునే క్రేజ్ తీసుకు వస్తారు. కానీ ఆమె వల్ల నష్టం జరగకూడదంటే.. బీఆర్ఎస్ పార్టీ మొత్తం కవిత అంటే ఎంతో అభిమానిస్తామని.. కానీ ఆమె రాజకీయ అత్యాశతోనే వెళ్లిపోయారని ప్రజలు అనుకునేలా చేయగలగాలి. తేడా వస్తే.. కవితను మరింత రాజకీయంగా బలపరిచినట్లే అవుతుంది.

**కవిత గౌరవానికి భంగం కలగనివ్వకూడదు !**

కవిత పట్ల పార్టీ శ్రేణుల్లో ఉన్న అభిమానాన్ని .. ఆమెను కేసీఆర్ కుమార్తెగానే చూస్తారన్న అంశాన్ని మర్చిపోకూడదు. ఆమె పట్ల వ్యక్తిగత గౌరవం ఉన్నప్పటికీ, ఆమె రాజకీయ అత్యాశ వల్లే ప్రస్తుత పరిస్థితులు తలెత్తాయని ప్రజలు భావించేలా చేయగలిగితేనే బీఆర్ఎస్ ఇమేజ్ డ్యామేజ్ కాకుండా ఉంటుంది. లేనిపక్షంలో, కేవలం ఒక వ్యక్తిని రక్షంచే ప్రయత్నంలో పార్టీ తన సొంత క్యాడర్‌లోనే వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుంది. అలా చేయడం అంటే కవితను రాజకీయంగా అతిగా ప్రమోట్ చేయడమే అవుతుంది.

**కుటుంబ సమస్యగానే ట్రీట్ చేయాలి !**

తెలంగాణ ప్రజల సమస్యలను పక్కన పెట్టి, కేవలం కుటుంబ రాజకీయాల్లోనే బీఆర్ఎస్ మునిగి తేలుతుందనే భావన అసలు రానివ్వకూడదు.
వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ తిరిగి పుంజుకోవాలంటే, కవిత అంశాన్ని పార్టీ వ్యవస్థ నుంచి వేరు చేసి చూడాల్సిన అవసరం ఉంది. ఆమెకు ఎంత ప్రాధాన్యం ఇస్తే.. అంతగా బీఆర్ఎస్ కు నష్టం జరుగుతుంది. కుటుంబంతో గొడవపడి బయటకు వెళ్లిన వ్యక్తిలాగే చూసుకోవాలి. కవిత విషయాన్ని బీఆర్ఎస్ నాయకత్వం ఎంత చాకచక్యంగా హ్యాండిల్ చేస్తుందనే దానిపైనే ఆ పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉందని అనుకోవచ్చు.

# ఐదు రోజులు మంచినీళ్లు అందించడం కుదరదు

**– చేదుడు, బోరు, వాగుల చెల్మల నీరు వాడుకోండి**
**– ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్**

**తెలుగు వెలుగు :వికారాబాద్జిల్లా ప్రతినిధి, డిసెంబర్: 6,**

జనవరి 7 నుండి జనవరి 11వరకు త్రాగు నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడ్తుందని
మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లూరు నుండి గౌరిదేవిపల్లి వద్ద వాల్వు మరమ్మత్తుల నిర్వహణ కారణంగా ముడి నీరు రానందున, ఫిల్టర్ చేయడం కుదరదు. చేదుడు, బోరు బావులు, వాగు వంకల్లో



చెలిమెలు కొట్టి మంచినీళ్లు తెచ్చుకొని వాడుకోగలరని సూచించారు.
వికారాబాద్ , తాండూర్, పరిగి నియోజకవర్గాల పరిధిలో ఉన్నా మున్సిపాలిటీ, గ్రామాలకు నీటి సరఫరా చేయలేకపోతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ అంతరాయాన్ని గుర్తించి సహకరించ వలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలోనూ మళ్లీ జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ




తెలంగాణలో గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజన ఏమాత్రం శాస్త్రీయంగా లేదని, దీనివల్ల పరిపాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ.. గత పాలకులు ప్రజల విజ్ఞప్తులను, భౌగోళిక పరిస్థితులను పక్కనబెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం, కేవలం అదృష్ట సంఖ్యల ఆధారంగానే జిల్లాలను, మండలాలను ఏర్పాటు చేశారని విమర్శించారు. దీనివల్ల ఒకే నియోజకవర్గంలోని మండలాలు వేర్వేరు జిల్లాల పరిధిలోకి వెళ్లాయని, ప్రజలు తమ పనుల కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రస్తుత జిల్లాల ఏర్పాటు వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను సరిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి తెలిపారు. ప్రజా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాన్ని మరోసారి శాస్త్రీయ పద్ధతిలో పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాల వారీగా ఉన్న లోపాలు, ప్రజా సమస్యలపై అధికారుల నుంచి ప్రభుత్వం ప్రత్యేక నివేదికలను కోరిందని, ఆ నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ఆయన వెల్లడించారు. జిల్లాల మార్పులు లేదా చేర్పుల విషయంలో ప్రభుత్వం ఎటువంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోదని మంత్రి హామీ ఇచ్చారు. అధికారుల నివేదిక అందిన తర్వాత, దానిపై మంత్రివర్గంలో లోతుగా చర్చించి, అనంతరం శాసనసభలో సభ్యులందరి అభిప్రాయాలను తీసుకుంటామని చెప్పారు. పరిపాలన వికేంద్రీకరణ అనేది కేవలం అంైల్లో కాకుండా, ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు చేరువగా ఉండాలనే లక్ష్యంతోనే ఈ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ఉంటుందని పొంగులేటి స్పష్టం చేశారు.

# తిరుపరంకుండ్రం దీపం వెలిగించుకోవచ్చు: మద్రాస్ హైకోర్టు



మదురైలోని ప్రసిద్ధ తిరుపరంకుంద్రం కొండపై కార్తీక దీపం వెలిగించే అంశంపై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ వివాదంపై గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలను సమర్థిస్తూ డివిజన్ బెంచ్ తుది తీర్పు వెలువరించింది. ఆలయ భూమిలో, ఆలయ యాజమాన్యం దీపం వెలిగిస్తే శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని ప్రభుత్వం వ్యక్తం చేసిన భయాన్ని కోర్టు కొట్టిపారేసింది. ప్రభుత్వమే స్వయంగా అల్లర్లను ప్రోత్సహిస్తే తప్ప, ఒక దీపం వెలిగించడం వల్ల ప్రజా శాంతికి భంగం వాటిల్లుతుందనే వాదన నమ్మశక్యంగా లేదు అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది.
తిరుపరంకుంద్రం కొండపై అరుల్మిగు సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం , సిక్కందర్ బాదుషా దర్గా.. రెండూ ఉన్నాయి. కొండపై ఉన్న ఒక రాతి స్తంభంపై కార్తీక దీపం వెలిగించాలని భక్తులు డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అది దర్గాకు చెందిన ప్రాంతమని, అక్కడ దీపం వెలిగిస్తే మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తుతాయని ప్రభుత్వం వాదిస్తూ వస్తోంది. దీనిపై గతంలో సింగిల్ జడ్జి దీపం వెలిగించడానికి అనుమతినిస్తూ తీర్పునిచ్చారు. ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్‌ను విచారించిన ధర్మాసనం, సింగిల్ జడ్జి ఆదేశాలను సమర్థించింది.
దర్గా సమీపంలోని సదరు రాతి స్తంభం దర్గాకు చెందిందంటూ చేసిన వాదనలను కోర్టు దుర్మార్గమైనవి అని అభివర్ణించింది. ఎత్తైన ప్రదేశంలో దీపం వెలిగించడం అనేది హిందూ భక్తుల ఆచారం అని, భక్తుల కోరిక మేరకు ఆలయ యంత్రాంగం ఆ పని చేయకుండా ఉండటానికి ఎటువంటి కారణం కనిపించడం లేదని స్పష్టం చేసింది. ప్రభుత్వ యంత్రాంగం ఇలాంటి సున్నితమైన విషయాల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించింది.
కోర్టు తీర్పుతో తిరుపరంకుంద్రం మురుగన్ భక్తుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. దశాబ్దాలుగా సాగుతున్న ఈ వివాదానికి తెరపడటమే కాకుండా, తమ సంప్రదాయం ప్రకారం కొండపై దీపం వెలిగించుకునే వెసులుబాటు కలగడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ముఖ్యమంతి కప్పును గెలుచుకోండి

**– గ్రామీణ యువతకు ఆటల పోటీలు**
**ఇ జిల్లా క్రీడల అధికారి సత్తార్**
**తెలుగు వెలుగు: వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి:6.**



సీఎం కప్ 2025 –26 లో భాగంగా జిల్లా లో గ్రామ, మండల, అసెంబ్లీ, జిల్లాస్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి సత్తార్ తెలిపారు. గ్రామపంచాయతీ స్థాయిలో జనవరి 17 నుండి 22 వరకు అథ్లెటిక్స్, కబడ్డీ , కోకో, వాలీబాల్, యోగ 28 నుండి 31 జనవరి వరకు మండల స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్బాల్ ,కబడ్డీ కోకో ,వాలీబాల్ యోగ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 3 నుండి 7 ఫిబ్రవరి వరకు అథ్లెటిక్స్, బాస్కెట్బాల్, చెస్ సైక్లింగ్, ఫుట్బాల్, హ్యాండ్ బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్ మరియు యోగ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 10
నుండి 14 వరకు ఆర్చరీ, అథ్లెటిక్స్, అత్యపత్య, బ్యాట్మెంటన్, బేస్ బాల్, బాస్కెట్బాల్, బాక్సింగ్, చెస్, సైక్లింగ్, ఫుట్బాల్, జిమ్నాస్టిక్స్, హ్యాండ్ బాల్, హాకీ, జూడో, కబడ్డీ, కరాటే, కోకో, కిక్ బాక్సింగ్, నెట్ బాల్, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టైక్వాండో, వాలీబాల్, రెజ్లింగ్ లతో తో పాటు యోగ కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.
ఆసక్తి గల యువతి, యువకులు http://satg.telangana.gov.in/cmcup/signup. ఆన్లైన్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా ఆయన తెలిపారు.

# శిశు మందిర్ లో విభాగ్ స్థాయి ఆటల పోటీలు.

**– అఖండ జ్యోతి వెలిగించి ప్రారంభించిన కేంద్ర హెూమ్ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్**





**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 6**

శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో విభాగ్ స్థాయి ఆటల పోటీలను కేంద్ర హెూంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ సరస్వతీ మాతకు పూల మాలను అర్పించి అఖండ జ్యోతి వెలిగించి ఆటల పోటీలను ప్రారంభించారు. పాఠశాల అధ్యక్షులు బల్మూరి కర్ణాకర్ రావు ఖేల్ కూద్ ప్రారంభ ప్రకటన చేసారు. సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ అతిథి పరిచయము చేయగా శైక్షనిక్ ప్రముఖ్ కాటం రవీందర్ కార్యక్రమ ప్రస్తావన చేయడం జరిగింది.

సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి మాట్లాడుతూ ఆటలు మానవ జీవితంలో నాయకత్వ లక్షణాలను పెంపొందిచడానికి, ధైర్యాన్ని పెంచడానికి, మానసిక ఉల్లాసం కల్పించడానికి తోడ్పడతాయని పేర్కొన్నారు.

సంజయ్ సందేశమిస్తూ విద్యార్థులను మీరు చాలా అదృష్టవంతులని, శిశుమందిర్లో విద్య నభ్యసించడం చాలా గొప్పతనంగా భావించాలని, మీరంతా దేశ సేవ చేయడానికి సైనికులుగా ముందుళ్లాలని మాట్లాడారు. విద్యతో సంపాదన రావచ్చు కానీ విద్యతో సంస్కారం రాకపోతే ఆ సంపాదన కుటుంబానికి, సమాజానికి భారమే. ఇది గమనించే సరస్వతీ శిశు మందిర్ పిల్లలను ఉద్యోగార్థులుగా కాదు, దేశ సేవకులుగా తయారు చేస్తుంది. ఇక్కడి విద్యార్థి తన గురించి మాత్రమే కాదు, సమాజం గురించి ఆలోచిస్తాడు. ఇదే నిజమైన విద్య అని పేర్కొన్నారు. శిశు మశీది రాలలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నేర్పిస్తారని అన్నారు.

ఈ కార్యక్రమశీలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సరస్వతీ విద్యాపీఠం కరినగర్ జిల్లా అధ్యక్షులు బొడ్ల శ్రీనివాస్, కోశాధికారి గట్టు రాంప్రసాద్, సహకార్యదర్శి ముకుందం, సభ్యులు గుగ్గిళపు రమేష్, చందా సుధాకర్, తణుకు మహేష్, రాపర్తి శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, తాటి రాజేశ్వర్ రావు, పోలు సత్యనారాయణ పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ క్రీడల కార్యదర్శి వేణుగోపాల్ ఆధ్వర్యంలో పి. ఈ. టీ లు, ప్రబంధకులు, వివిధ పాఠశాలల నుండి 611మంది క్రీడాకారులు ఆయా పాఠశాలల ప్రధానాచార్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఆటల పోటీలను విజయవంతం చేశారని కార్యక్రమ నిర్వాహకులు పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

# రామగుండం ప్రజలపై అయ్యప్ప స్వామి దీవెనలు ఉండాలి

**– తెలంగాణకు మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేలా ఆ అయ్యప్పస్వామి వారు దీవించాలి**
**– రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 06:** అయ్యప్ప స్వామి దీవెనలు ఈ ప్రాంత ప్రజలపై, కార్మికులపై, కర్షకులపై ఉండాలనీ, తెలంగాణకు మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేలా ఆ అయ్యప్ప దీవించాలనీ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అయ్యప్పస్వామి వారిని వేడుకున్నారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ 31వ సారి అయ్యప్ప స్వామి మాలధారణ తీసుకుని 41 రోజుల మండల దీక్షను పూర్తి చేసుకుని స్దానిక అయ్యప్పస్వామి వారి ఆలయంలో ఇరుముడి ధరించి శబరిమలై సందర్భంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వారి కుమారుడు మణిదీప్ తో కలిసి గోదావరిఖని శ్రీ కోదండరామలయం లోని అయ్యప్పస్వామి ఆలయంలో గురుస్వామి చేత పూజ కార్యక్రమాలను నిర్వహించి, ఇరుముడి కట్టుకుని కుటుంబ సభ్యుల, అభిమానుల, బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమక్షంలో ఇరుముడితో శబరిమలైకు బయలుదేరారు. అంతకుముందు ఇరుముడితో అయ్యప్ప ఆలయంలో, శివాలయంలో, రామాలయంలో ప్రదక్షణలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని అయ్యప్ప స్వామినీ వేడుకున్నారు. గత 31 సంవత్సరాలుగా తాను అయ్యప్ప దీక్షను తీసుకున్నానని, ఐదు సార్లు పెద్దపాదం ద్వారా స్వామి వారిని కొండలు వెళ్ళి దర్శనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈసారి కూడా పెద్దపాదం ద్వారా శబరిమలై దర్శనం చేసుకోవడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణాలో కేసీఆర్ ప్రభుత్వం రావాలని, త్వరలో జరుగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ కార్పొరేటర్లు అధిక సంఖ్యలో గెలిచి, మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేలా ప్రజలు, ఆ అయ్యప్ప స్వామి దీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాముకుంట్ల భాస్కర్, పెంట రాజేష్, నారాయణదాసు మారుతి, కల్వచర్ల కృష్ణవేణి, బాదే అంజలి, గాధశీ విజయ, బోడ్డుపల్లి శ్రీనివాస్, పిల్లి రమేష్, మేతుకు దేవరాజ్, కరవేది శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని సంద్యారెడ్డి, బుర్రి వెంకటేష్, నీరటి శ్రీనివాస్, నూతి తిరుపతి, సట్టు శ్రీనివాస్, ఆర్షనపల్లి శ్రీనివాస్, జిట్టవేన ప్రశాంత్, కొడి రామక్రిష్ణ, గుంపుల లక్ష్మ, కనకలక్ష్మి, గుర్రం పద్మ , కిరణ్ జీ, చింటూ, ఇరుగురాళ్ల శ్రావణ్, ఆవునూరి వెంకటేష్, కనకరాజ్, డాక్టర్ బుషేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కంపెనీ స్థాయి హాకి క్రీడా పోటీలు





**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 06:** వర్క్ ఫీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి కంపెనీ స్థాయి హాకి క్రీడా పోటీలను జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ–1 జిఎం డి.లలిత్ కుమార్ హాజరై జెండా అవిష్కరణ చేసి టాస్ వేసి హాకి క్రీడా పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భముగా మొదట ముఖ్య అతిథి జిఎం అర్జీ 1 లలిత్ కుమార్ క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ సింగరేణి స్థాయి హాకి వార్షిక క్రీడా పోటిల్లో మంగళవారం ఆర్జీ 1, 2, కొత్తగూడెం కార్పోరేట్ ఏరియాలు జట్లుగా తలపడనున్నాయని, పోటీలలో మందమర్రి,బెల్లంపల్లి శ్రీరాంపూర్, ఆర్జీ.3 భూపాలపల్లి, మణుగూరు ఇల్లందు ఏరియాలు జట్లుగా హాకి పోటిలలో పాల్గొననున్నాయని తెలిపారు. పోటీలలో క్రీడాకారులు క్రీడా నైపుణ్యంలో ఎంతో మెలకువలతో ఆడాలని ఇట్టి క్రీడలు జీవితంలో ఎదుగుదలకు ఆత్మ స్థైర్యానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని పొందాలని ఓడిన వారు గెలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకొని లోటుపాట్లను సవరించుకొని ముందుకు సాగాలని తెలిపారు. పోటీలలో గెలుపొందిన వారికి కూడా ఫైనల్స్ ఆర్జీ.1 నందు నిర్వహించి కోల్ ఇండియాకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గతంలో ఆర్జీ.1, వివిధ ఏరియాల నుండి హాకి పోటిలలో కోల్ ఇండియా స్తాయిలో రాణించి ఉత్తమ ప్రతిభ కనపరచిన సీనియర్ హాకి క్రీడాకారులను శాలువాతో సన్మానించి పూల బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎస్ ఓటు జియం కే.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధులు పెరుమాళ్ళ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, గౌరవ కార్యదర్శి హనుమంతరావు, ఎక్ష ప్లోరేషన్ డిజియం రమేష్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, అన్ని ఏరియాల క్రీడా సూపర్ వైజర్స్ జాన్స్ వెస్లీ, సి.హెచ్ అశోక్, పర్స శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, హెచ్ రమేష్, కొ ఆర్డినేటర్ సామల సత్యనారాయణ, సింగరేణి స్థాయి అన్ని ఏరియాల హాకి క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

# కోర పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు





**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 6**

37వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కరీంనగర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీముల్లా షా, కోర ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ వంగల సంతోష్ రెడ్డి, ఎస్ వి జె సి విద్యాసంస్థల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ, సామాజికవేత్త గన్ శ్యాం ఓజా లు హాజరై రోడ్డు ప్రమాదాల నివారణ, తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు పాఠశాల సిబ్బంది ఘన స్వాగతం పలికి, పుష్పగుచ్చాలను అందించి. శాలువాలతో సత్కరించి ,మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటాన్ని బహుమతిగా అందించారు.

అనంతరం రోడ్డు భద్రతకు సంబంధించి పోస్టర్ను విద్యార్థులచే ఆవిష్కరించారు. ప్రతి ఒక్క విద్యార్థి రోడ్డు భద్రతకు సంబంధించిన ఫ్లకార్డులను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించాలని,తద్వారా మనము క్షమంగా ఉండటమే కాకుండా రోడ్డుపైన ప్రయాణించే తోటి వారు కూడా క్షమంగా ఉండగలుగుతారని తెలిపారు. ముఖ్యంగా టీనేజీ వయస్సు కల యువకుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ ఉంచి వారికి లైసెన్సు వచ్చిన తర్వాతే వాహనాన్ని అందించాలని కోరారు. మైనర్లు వాహనం నడిపి ప్రమాదానికి బాధ్యులు అయితే. మైనర్లకు వాహనం ఇచ్చిన యజమానిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి,కఠినమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.. ఎస్ వి జె సి విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరి మహిపాల్ రెడ్డి, ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీముల్లాషా తోపాటు, కోర ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ వంగల సంతోష్ రెడ్డి, ఎస్ వి జె సి విద్యాసంస్థల డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, కాంతాల రాంరెడ్డి, మేడవెంకట వరప్రసాద్, సామాజికవేత్త గన్ శ్యాం ఓజా, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికలకు బీజేపీ సన్నాహక సమావేశం

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్ (రామగుండం), జనవరి 6:**



బిజెపి రామగుండం మండల అధ్యక్షులు మిట్టపెల్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్పొరేషన్ ఎన్నికల సన్నాహక సమావేశ కార్యక్రమానికి బిజెపి రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె సమావేశంలో పాల్గొని పార్టీ, కార్యకర్తలు, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయదలచిన ఆశావహులకు దిశా నిర్దేశం చేశారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ, బలోపేతానికి ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

బిజెపి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీస్కుళ్లడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. ప్రతి బూత్ స్థాయిలో పార్టీని, మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి మండల ప్రధాన కార్యదర్శి, ఈదునూరి చిరంజీవి, ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, మండల పార్టీ, సీనియర్ నాయకులు, తోట కుమారస్వామి, సప్ప నాగరాజు, పల్లికొండ నర్సింగ్, సిలివేరి ఆంజనేయులు, పల్లికొండ భూమయ్య, ఈదునూరి మల్లేష్, ఎన్.రెడ్డి రాజేష్, గౌర్ దీపు, దమరకుంట గణేష్, ఉప్పలంచ శ్రీనివాస్, మేకల సదానందం, అరెందల దుర్గేష్, హరికృష్ణ, బుర్ర నరేష్, రేగొండ సంతోష్, ఈదునూరి శ్రీకాంత్, గాండ్ల శివకృష్ణ, మంతెన శ్రీనివాస్, మంద శ్రీనివాస్, మహాత్మా ఆనంద్, పల్లికొండ పరుశురాం, ఉయ్యాల ఉదయ్, నున్న రజిని, కుమ్మరి కుమార్, శివ, సాయి, నరేష్, శివ, సురేష్, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పోటీ చేసే ఆశావహులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాముని గుండాల కొండపై సంకష్ట హర చతుర్థి వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 06:**

రాముని గుండాల కొండ వద్ద స్వయంభువుగా వెలసిన శ్రీ మహా గణపతి బారి రాతి విగ్రహం వద్ద మంగళవారం ఆలయ పూజారి కొండపల్కల నరేష్ ఆచారి అద్వర్యంలో సంకష్ట హర చతుర్థి సందర్భంగా శ్రీ మహా గణపతికి ప్రత్యేక పూజ కార్యక్రమం అభిషేకం అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఆదివారం, బుధవారం, ప్రతి నెల పౌర్ణమి తరువాత 4వ రోజు సంకష్ట హర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమం అభిషేకం, అర్చన నిర్వహించారు. పూజ కార్యక్రమానికి రామగుండం యస్.ఐ సంధ్య, ఆలయ కమిటి సభ్యులు మేడి తిరుపతి, గున్నాల శ్రీనివాస్, గంగాధర్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజ కార్యక్రమం నిర్వహించారు.

# భూ భాధితురాలు రమాదేవి ఇంటిని సందర్శించిన హైకోర్టు రిటైర్డ్ జడ్జి.



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 6**

కరీంనగర్ నగరంలోని వావిలాలపల్లి గుండ్ల హనుమాన్ ఆలయం పక్కన రమాదేవి ఇంటి వద్ద జరిగిన పేలుళ్ల సంఘటనపై వాళ్ళ ఇంటిపై ఆక్రమణ , అక్రమ నిర్మాణాలు, కూల్చివేతలు,ఆ ఇంటిపై జరిగిన దాడి సంఘటనాలన్నింటిపై విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీసు, రెవెన్యూ,మునిసిపల్ తో పాటు అటవీ శాఖ అధికారులు నివేదికను బహిర్గతం చేయాలని ఆ భాధితురాలి కుటుంబానికి న్యాయం అందించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ చంద్రకుమార్ డిమాండ్ చేశారు,.ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని వారికి న్యాయం జరిగేంత వరకు వారి పక్షన ఉండి వారికి సహాయ సహకారాలు అందిస్తామని బాధితులకు చట్టరీత్య తగు న్యాయం చేయాలని రిటైర్డ్ హై కోర్టు జడ్జి కోరారు. ఈయొక్క కార్యక్రమంలో న్యాయవాదులు రఘువీర్, సతీష్, రమేష్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బిజెపి పశ్చిమ జోన్ బూత్ స్థాయి సమావేశం నిర్వహించిన జాడి బాల్రెడ్డి

**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 6**



కరీంనగర్ బిజెపి పశ్చిమజోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో 19,20 డివిజన్లోని బూత్ స్థాయి సమావేశం నిర్వహించి జాడి మాట్లాడుతూ 19 ,20 రెండు డివిజన్ల నుండి బిజెపి అభ్యర్థులు గెలిపించుకుంటాం అని ,అలాగే కరీంనగర్ నగర మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుంటాశీ అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కేంద్రం నుండి 450 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి డివిజన్లను అభివృద్ధి చేశారని, రేకుర్తి విలీన గ్రామంలో వేసిన సిసి రోడ్లు డ్రైనేజీలు పూర్తి కేంద్రం నిధుల నుండి అభివృద్ధి జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి మూడు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు కరీంనగర్ కార్పొరేషన్ కు ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు రావని అన్నారు. బిజెపి పార్టీ ప్రజలు గెలిపిస్తే బండి సంజయ్ కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని ఇంకా అభివృద్ధి చేస్తారని అన్నారు రెండు డివిజన్ల ప్రజలు గతంలో కాంగ్రెస్ పార్టీకి బి ఆర్ ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారని ఈ ఎన్నికల్లో బిజెపి పార్టీకి అవకాశం కల్పించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు జాన పట్ల స్వామి, సంకటి శ్రీనివాస్ రెడ్డి, శక్తి కేంద్రం ఇన్చార్జిలు పొన్నాల రాము, పర్వతం మల్లేశం, గోదరి నరేష్, గంట్ల నరసింహారెడ్డి, విష్ణు ప్రసాద్, రావు, సాయికృష్ణా రెడ్డి, అన్నాజీ వినీత్, పింగిలి ప్రతాప్ రెడ్డి, నాంపల్లి, శంకర్, రమేష్, ప్రకాష్, ఐలయ్య, చందు, వినీత్, రాహుల్, మల్లికార్జున్, భూమయ్య, మధు, కే అజయ్, రవి నాయక్, శంకరచారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి..

**– ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 06:**



అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తోక పేరుతో చలామణి అవుతున్న శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేష్ కి వినతి పత్రం అందజేయడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని సంజయ్ గాంధీనగర్ లోని శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్ పాఠశాల గ్లోబల్ ఎడ్జ్ అనే తోక పేరుతో చలామణి అవుతు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, పారిశ్రామిక ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. జీవో.ఎంఎస్. నెంబర్ 91ని పాటించకుండా, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన పాఠశాల యాజమాన్యాలే, తప్పుడు ప్రచారాలు చేస్తే విద్యాబుద్ధులు ఎవరు నేర్పుతారని ఆయన సూటిగా ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని,తోక పేర్లను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ కార్యదర్శి మాతంగి సాగర్, గొడిసెల ప్రణీత్, తడిగుప్పుల సాయి అను, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి

**– బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల రాజేందర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 06:**



రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో రామగుండం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బిజెపి జెండా ఎగరవేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల రాజేందర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ జనగామ మండలం అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా రావుల రాజేందర్ హాజరై మాట్లాడారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో గెలిపించుకునే దిశగా కార్యకర్తలు అందరు కూడా పనిచేసి రామగుండం కార్పొరేషన్ కైవసం దిశగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు మచ్చ విశ్వాస్, బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, జనరల్ సెక్రటరీ ఇరుగురాల శివ కుమార్, బండారి శ్యామ్, జనగామ శివరాం, మామిడి సంపత్, తడగొండ నర్సయ్య, అంకార్ భారత్, పిట్టలా కొమురయ్య, కుమ్మరి మల్లేష్, కొమురవెల్లి విశనాథ్, గుండెబోయిన సంతోష్ పృథ్వి, పంగ రవి, హర్ష, హనుమండ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ కు ఎంపికైన హర్షవర్ధన్ కు నగదు ప్రోత్సాహం



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 06:**
రామగుండం పట్టణంలో గత 35 సంవత్సరాలుగా మాస్టర్ సురేష్ కరాటేలో చాంపియన్ గా నిలిచి 1000 మందికి పైగా విద్యార్థులను కరాటే లో శిక్షణను ఇచ్చి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఛాంపియన్స్ గా నిలిపారు. కరాటే శిక్షణ ద్వారా క్రమశిక్షణతో పాటు ఫిట్నెస్, స్వీయ రక్షణతో పాటు వారు జీవితంలో అత్యున్నత స్థాయిలో నిలదుక్కుకునేలా నిర్విరామంగా కృషి చేస్తూ అలుపెరగకుండా తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కష్టపడుతూ కరాటేలో విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ చాంపియన్లుగా తీర్చిదిద్దుతున్న వైనాన్ని గుర్తేరిగి పల్లికొండ రాజేష్ మాస్టర్ సురేష్ ని సుబోధ్ స్కూల్ యాజమాన్యంతో పాటు పలువురు ప్రముఖుల మధ్య ఘనంగా సన్మానించారు. అనంతరం మాస్టర్ సురేష్ నేతృత్వంలో ఇటీవలే రాష్ట్రస్థాయిలో పథకం సాధించిన హర్షవర్ధన్ త్వరలో పూణేలో జరగబోయే జాతీయస్థాయి కాంపిటీషన్ లో పాల్గొనేందుకు వెళుతున్న సందర్భంలో భరోసా స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఉడతా భక్తిగా నగదు ప్రోత్సాహం అందజేశారు. పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నిర్విరామంగా నిబద్ధతతో తాను నేర్చుకున్న విద్యని ఎంతోమంది పంచుతూ కరాటేలో రాష్ట్రస్థాయితోపాటు జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో కూడా విజేతలుగా నిలిపి రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్న వడ్డేపల్లి సురేష్ శిక్షణలో మెలుకువలు నేర్చుకొని రత్నాలుగా మారుతున్న విద్యార్థుల భవిష్యత్తు రాబోయే రోజుల్లో అత్యున్న స్థాయిలో నిలవబోతుందని, కేవలం కరాటేలో శిక్షణ అనే కాకుండా విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ఫిట్నెస్ సమాజం పట్ల అవగాహన విద్య పట్ల ఏకాగ్రత ఆదర్శవంతమైన పలు విషయాల పట్ల అవగాహన కల్పిస్తూ ఎనలేని సేవలందిస్తున్న వడ్డేపల్లి సురేష్ గారిని ఈ సందర్భంగా సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని, అలాగే హర్షవర్ధన్ కు నగదు ప్రోత్సాహం అందజేయడానికి సహకరించిన భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు నసీమ, రాంసింగ్ టాగూర్, బల్వన్ సింగ్ టాగూర్, రమేష్ తో పాటు హెల్ప్ టూ నీడి వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు.

# సిర్సపల్లి డంపింగ్ యార్డ్‌తో హుజూరాబాద్ ప్రజల జీవితాలపై ముప్పు

**– శాసనమండలిలో సమస్యను గట్టిగా ప్రస్తావించిన ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్**

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజూరాబాద్ జనవరి 6**
హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ భద్రత, రైతుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న సిర్సపల్లి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనపై శాసనమండలి వేదికగా ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ తీవ్ర స్థాయిలో గళమెత్తారు.
హుజూరాబాద్ పట్టణానికి అతి సమీపంలో ఉన్న సిర్సపల్లి గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల ఏర్పడే దుష్పరిణామాలను ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు.
ఈ సందర్భంగా డాక్టర్ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ డంపింగ్ యార్డుల్లో వ్యర్థాలను కాల్చడం వల్ల గాలిలోకి విడుదలయ్యే కాడ్మియం, క్రోమియం వంటి విషపూరిత రసాయనాలు మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని హెచ్చరించారు.
ఈ రసాయనాల ప్రభావంతో పిల్లల్లో శ్వాసకోశ వ్యాధులు, చర్మ రోగాలు, నర సంబంధిత సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు.



సిర్సపల్లి గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే అక్కడి ప్రజలకే కాకుండా హుజూరాబాద్ పట్టణంతో పాటు చుట్టుపక్కల అనేక గ్రామాల ప్రజలు కూడా కాలుష్యానికి గురవుతారని తెలిపారు.
ప్రత్యేకించి గాలిలో కాలుష్యం పెరిగి, తాగునీరు కలుషితమవడంతో జన జీవనం తీవ్రంగా దెబ్బతింటుందన్నారు.
డంపింగ్ యార్డ్ వల్ల భూగర్భ జలాల స్థాయి తగ్గిపోవడంతో పాటు, నీటి కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు.
దీంతో వ్యవసాయానికి ఉపయోగించే నీరు కలుషితమై పంట దిగుబడులు తగ్గిపోతాయని, పంట భూముల విలువ పడిపోయి రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఈ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన ఎలా తీసుకొచ్చారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించిన ఎమ్మెల్సీ,
స్థానిక ప్రజల అభిప్రాయాలు, రైతుల అభ్యంతరాలు పరిగణలోకి తీసుకోకుండా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు.
ప్రస్తుతం సిర్సపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర భయాందోళనలో ఉన్నారని, తమ ఆరోగ్యం, భూములు, భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సభకు వివరించారు.
డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో తమ గ్రామం నివాసయోగ్యం కాకుండా మారుతుందనే భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.
అందుకే ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని
సిర్సపల్లిలో తలపెట్టిన డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని శాసనమండలి వేదికగా ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ గట్టిగా కోరారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, కాలుష్యం లేని ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలించాలని,హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎదులపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగానే కృషి చేస్తా

**– రెండు సంవత్సరాల నుండి గ్రామంలో సర్పంచ్ లేక**
**– గ్రామ అభివృద్ధి ఎంతో కుంటుపడిందని గ్రామ ప్రజల సహకారంతో**
**– గ్రామాన్ని అభివృద్ధి చేసే ప్రయత్నంతోనేసర్పంచ్ పరిపాలన సాగిస్తా**
**– ఎదులపల్లి గ్రామసర్పంచ్ బందెల చందన శ్రీనివాస్**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 6**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఎదులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా నూతనంగా గెలిచిన బందెల చందన శ్రీనివాస్ తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాలు గడిచిన తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో ఎదులపల్లి గ్రామ ఓటర్లు తమకు ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు పత్రిక ముఖంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన రెండు సంవత్సరాలను గ్రామాల ప్రథమ పౌరుడైనటువంటి సర్పంచ్లు లేకపోవడంతో గ్రామాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేకపోయాయని గడిచిన రెండు సంవత్సరాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు గ్రామం లోని ఉన్నటువంటి పారిశుద్ధ సమస్యలే కానీ ఇతర ఎటువంటి సమస్యలు ఉన్న గ్రామపంచాయతీ కార్యదర్శులు వారికి సరి అయిన సమయాల లో జీతభత్యాలు రాకుండా కూడా విధులను



నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధి కోసం వారికి తోచే విధంగా గ్రామ పరిపాలనలకు ఎంతో కృషి చేశారని ప్రస్తుతం సర్పంచ్ గా గెలిచిన తాము గ్రామ అభివృద్ధి కోసం ప్రజల అందరి సహాయసకారులతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే విధంగానే పనులను చేస్తామని మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఏదులపల్లి గ్రామంమీదుగా గతంలోమెదక్ ఆర్టీసీ డిపోబస్సు నడిచేదని గత పాలకుల నిర్లక్ష్యంతో రోడ్డు ధ్వంసం గా ఉండడంతో మెదక్ డిపో ఆర్టీసీ యాజమాన్యం బస్సును నడపకపోవడంతో మెదక్ వెళ్లాలన్న ఇటు మండల కేంద్రమైన వెల్దుర్తికి వెళ్లాలన్న వచ్చిరాని ఆటోల సౌకర్యంతో ప్రయాణాలను చేసినటువంటి సందర్భాలలో ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నటువంటి సందర్భాలుఎన్నో ఉన్నాయని ఆటోలో ప్రయాణం చేసినటువంటి సందర్భాలలో ప్రమాదాలకు గురి అయ్యారని రానున్న రోజుల్లో మెదక్ నుండి బండ పోసానిపల్లి వయా ఎదుల పల్లి మీదుగా వెల్దుర్తి వరకు ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు సౌకార్యాన్ని కల్పించే ప్రయత్నం చేస్తామని వారు అన్నారు ఎదులపల్లి మీదుగా వెల్దుర్తి మండల కేంద్రానికి బస్సు వేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘు నందన్ రావు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే మీకు ఉన్నటువంటి ఇబ్బందులను ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందనివారు తెలియజేశారు సర్పంచ్ అభ్యర్థిగా గెలిచిన అనంతరం నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిట సునీత రెడ్డి ని కలిసి ఇరువురం సాలువులతో సన్మానించుకోవడం జరిగిందని అన్నారుగ్రామస్తులు గ్రామంలోని ఉన్నటువంటి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ఎటువంటి సమస్యనైనా తాను చేసే ప్రయత్నంలోనే ఉంటానని గ్రామ సమస్యలు సునాశయంగా వెనుక ముందు అయినా ప్రతి ఒక్క సమస్య తాము క్షణ్ణంగా పరిశీలించి సమస్యను తీర్చే విధంగానే తమ పరిపాలన ఉంటుందని వారు తెలియజేశారు గ్రామంలో గతంలో బోరుబావిలో బోరు మోటారు పడిపోవడంతో తాను గెలిచిన వెంటనే బోర్ బావిని బాగు చేసి గ్రామంలో నీటి సమస్య లేకుండా చేయడం జరిగిందని గ్రామంలోని గతంలో తడి పొడి చెత్త సేకరణ ట్రాక్టర్ చెడిపోవడంతో బాగు చేయించి వినియోగం లోకి తీసుకువచ్చామని గ్రామంలోని తడి పొడి చెత్త సేకరణ ట్రాక్టర్నువీధి వీధిన తిరుగుతూగ్రామ శివారులో కాకుండా డంపింగ్ యార్డ్ లో వేయడం జరుగుతుందని గ్రామస్తులు ఎటువంటి విభేదాలను పెట్టుకోకుండా అందరూ తమకు సహకరిస్తే మన గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగానే పరిపాలన సాగిస్తారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరేందర్ గౌడ్ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్లు పాల్గొన్నారు

# వందేళ్లుగా సమాజ , మాతృభూమి సేవ కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ....

**– ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే సంఘంలోకి వచ్చి పని చేయండి...**
**– విద్యావేత్తల సమావేశం లో తెలంగాణ ప్రాంత కార్యవాహ శ్రీ కాచం రమేష్ జి..**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 6**
వందేళ్లుగా సమాజ , మాతృభూమి సేవ కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అని, ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే సంఘంలోకి వచ్చి పని చేయాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ జి అన్నారు. రాష్ట్రీయ సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాల ను పురస్కరించుకొని కరీంనగర్లో విద్యావేత్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి, ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంఘ్ ప్రారంభం నుండి హిందూ సామాజానికి అవసరమైన ప్రతి విషయంలో పనిచేస్తూ వస్తుందన్నారు. సంఘ్ శతాబ్ది సందర్భంగా ఆర్ఎస్ఎస్ సమాజ పరివర్తన ద్వారా దేశ పరమవైభవం సాధ్యమని పంచ పరివర్తన్ కు పిలుపునిచ్చిందని , స్వయంసేవకులు కుటుంబ ప్రబోధన్, స్వదేశీ, సామాజిక పరివర్తన, పర్యావరణం , పౌరవిధుల పట్ల ఆలోచించే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు
సంఘ్ స్థాపకులు డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ ఆత్మవిశ్వాసంతో, దూర దృష్టితో



1925 సంవత్సరంలో విజయదశమి రోజున ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ వందేళ్లుగా సమాజ, మాతృ భూమి సేవ కోసం స్వచ్ఛందంగా పనిచేస్తుందన్నారు. భారతదేశ సమస్యలకు మన సమాజంలో ఉన్న అనైక్యతే ప్రధాన కారణమని డాక్టర్ జి భావించారని, ఆ దిశలోనే జాతిని సంఘటితం చేసే కార్యానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సమాజ , దేశహితం గురించి ఆలోచించే వ్యక్తులు దేశం నలుమూలల నుంచి కావాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. సామాజిక స్పృహ, జాతీయ భావన, సంఘటిత దృష్టి, నిస్వార్థం, తోటి వారి పట్ల ప్రేమ కలిగి ఉండడం, ఈర్ష ద్వేషం లేకుండా ఉండే వ్యక్తుల నిర్మాణం కోసమే ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఒక గంట శాఖ కార్యక్రమాల ద్వారా సమాజంలోని వ్యక్తుల్లో పరివర్తన తీసుకురావాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ ఇన్నేళ్లుగా



నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. హిందూ సమాజంలో మనమందరం ఒకే జాతి వారం అనే భావన నిర్మాణం కావాలన్నారు. హిందుత్వాన్ని మతకోణంలో , రాజకీయ కోణంలో ఆలోచించినంతవరకు ఆర్ఎస్ఎస్ ని అర్థం చేసుకోలేమని, ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే ఒక ఆరు నెలలు సంఘంలో వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చిన సర్ సంఘ చాలక్ మోహన్ భగవత్ జీ చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో
ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంఘచాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి
కరీంనగర్ జిల్లా సంఘచాలకులు సిఏ. నిరంజనాచారి, కరీంనగర్ జిల్లా సహ సంఘ చాలకులు ఎలగందుల సత్యనారాయణ తో పాటు విద్యావేత్తలు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్ష

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 06:**




రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 13 మందిని, సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా 12 మందికి రూ.28 వేల జరిమానా విధించారు. ఒక వ్యక్తికి రెండవసారి పట్టుబడగా ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.

# హుజురాబాద్ఉజమ్మికుంట మున్సిపల్ పోరులో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం : వొడితల ప్రణవ్

» గత పాలనలకు భిన్నంగా పట్టణాల అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం
» రాష్ట్రంలోనే టాప్ మున్సిపాలిటీలుగా హుజురాబాద్, జమ్మికుంట రూపాంతరం
» మున్సిపాలిటీలకు రూ.30 కోట్ల నిధులౌ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే పాలన
» ఆర్భాటం కాదు, అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజూరాబాద్ జనవరి 6**

హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల్లో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ధీమాగా ప్రకటించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, పట్టణాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, అలాగే జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్‌లో ప్రణవ్ అధ్యక్షతన హుజురాబాద్ఉజమ్మికుంట పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజల్లోకి



తీసుకెళ్లాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వార్డుల వారీ సమస్యలు, పార్టీ బలోపేతంపై సమగ్ర చర్చ జరిగింది.

**పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన రోడ్‌మ్యాప్**

ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల్లో గత కొన్ని సంవత్సరాలుగా జనాభా విపరీతంగా పెరిగిందని, దానికి అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంలో గత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. మేజర్ గ్రామ పంచాయతీలుగా ఉన్న ఈ ప్రాంతాలు మున్సిపాలిటీలుగా ఎదిగినప్పటికీ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సరైన పరిష్కారం దక్కలేదన్నారు.

వార్డుల వారీగా డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి అనేక సమస్యలపై గతంలో పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు



ప్రారంభించిందని తెలిపారు. ఎస్డిఎఫ్ నిధుల నుంచి ఇప్పటికే కొన్ని కీలక పనులకు నిధులు వెచ్చించామని గుర్తు చేశారు.

**రూ.30 కోట్ల నిధులతో పట్టణాల ముఖచిత్రం మారబోతోంది**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు ప్రకటించిన అభివృద్ధి నిధుల్లో హుజురాబాద్, జమ్మికుంటకు చెరో రూ.15 కోట్లు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమని ప్రణవ్ అన్నారు. రెండు మున్సిపాలిటీలకు కలిపి మొత్తం రూ.30 కోట్ల నిధులు రావడం వల్ల పట్టణాల రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని చెప్పారు. ఈ నిధులతో పట్టణాల్లో పేరుకుపోయిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా మాస్టర్ ప్లాన్ రూపొందించామని, అభివృద్ధి పనులు త్వరలోనే క్షేత్రస్థాయిలో కనిపిస్తాయని ఆయన వివరించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా దశలవారీగా పనులు చేపడుతున్నామని తెలిపారు.

**ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రత్యేక నిధులు**



పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్న ప్రణవ్, హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులకు చెరో రూ.15 లక్షలు మొత్తం రూ.30 లక్షల నిధులు కేటాయించి అభివృద్ధి పనులు ఇప్పటికే శరవేగంగా పూర్తి చేశామని చెప్పారు. వైద్య సదుపాయాలు మెరుగుపడడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని అన్నారు.

**బీజేపీఉబీఆర్ఎస్ పాలనలో ఆర్భాటం తప్ప అభివృద్ధి శూన్యం : ప్రణవ్**

పట్టణాల్లో నేటికీ కనిపిస్తున్న అనేక సమస్యలకు ప్రధాన కారణం బీఆర్ఎస్, బీజేపీ పార్టీలేనని వొడితల ప్రణవ్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలను మభ్యపెట్టే ఆర్భాటాలు, ప్రచారాలు తప్ప అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించడంలో ఈ రెండు పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయని ఆరోపించారు.

మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లో కూడా కనీస సభా మర్యాదలు పాటించని కౌశిక్ రెడ్డి, మున్సిపాలిటీల్లో అధికారంలోకి వస్తే ఏ విధమైన పాలన చేస్తారో ప్రజలే ఆలోచించాలని ప్రశ్నించారు. ఇద్దరు ఎంపీలు, ఒక ఎమ్మెల్యే కలిసికట్టుగా పనిచేసినప్పటికీ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయమే ప్రజల తీర్పని గుర్తు చేశారు.

**మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విజయదుందుభి**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీపై చూపిన నమ్మకమే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతుందని ప్రణవ్ ధీమా వ్యక్తం చేశారు. వార్డుల అభివృద్ధితో పాటు హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, కేటాయించిన నిధుల వివరాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ప్రజల మధ్యే ఉండి, వారి సమస్యలపై పోరాడితేనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు.

ఈ సమావేశాల్లో హుజురాబాద్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ బలోపేతంపై సంకల్పం వ్యక్తం చేశారు.

# ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్వగృహంలో ఘనంగా

– శ్రీగోదా రంగనాధుల కళ్యాణ మహోత్సవం

**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 6**

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్వగృహంలో నిర్వహించినటువంటి శ్రీ గోదారంగానాధుల కళ్యాణ మహోత్సవం సందర్భంగ మాట్లాడుతూ భగవంతుని పూజా కార్యక్రమాలను చేయడం శుభఫలితాలు ఇవ్వడమే కాకుండా ఇంటికి భోగభాగ్యాలు లభిస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ భగవంతుణ్ణి ఆరాధించాలని , ధర్మాన్ని అనుసరిస్తూ అభివృద్ధికి చేయూతనివ్వాలని చెప్పారు. పలు పురాణాలలో తెలపబడినటువంటి పూజా విధానాలను ఆచరించడమే కాకుండా ఇతరులకు తెలియపరచి ఈ మాసంలో జరిగే అటువంటి శ్రీ గోదారంగనాధుని కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించుకుంటారని ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. వైష్ణవ సాంప్రదాయం



ప్రకారం ఈ కార్యక్రమాన్ని చాలా గొప్పగా అట్టహాసంగా వివిధ ప్రాంతాలలో నిర్వహించడం, ఆ ఆనమయితిని కొనసాగించడం జరుగుతుందని గుర్తు చేశారు.

ధనుర్మాసం సందర్భంగా కరీంనగర్ లోని సప్తగిరి కాలనీలో గల శ్రీ కోదండ రామాలయం వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం నుండి నిర్వహింపబడుతున్న ఇంటింటా శ్రీ గోదారంగనాధుల కళ్యాణ మహోత్సవంలో భాగంగా కళ్యాణ కతువును నిర్వహించడం పూర్వజన్మ సుకృతమని అభిప్రాయపడ్డారు.

వేదమంత్రాల మధ్య సాంప్రదాయబద్ధంగా శ్రేయోభిలాషులు, బంధుమిత్రుల సమక్షంలో నిర్వహింపబడినటువంటి మహోత్సవంలో భాగంగా గృహాన్ని వివిధ రకాల పుష్పాలతో,మాలలతో చక్కగా అలంకరించి కళ్యాణ ఘట్టానికి స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో కేఅబశ్రీశ్రీ.గౌతమ్ రావు వికాస తరంగిణి కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు, తుమ్మల రమేష్ రెడ్డి కోదండ రామాలయం గౌరవ అధ్యక్షులు ,వికాస తరంగిణి సభ్యులు మాజీ కార్పొరేటర్, గోనె రాజి రెడ్డి గారు , కోదండ రామాలయం కార్యదర్శి, ముస్కు రాజి రెడ్డి, ఉమా రాణి , సిహెచ్ అరుణ గారు తదితరులు పాల్గొన్నారు.

# రూ.50 వేల లంచం తీసుకుంటూ తహసీల్దార్ పట్టివేత ఉ తెలంగాణ ఏసీబీ సంచలనం



కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట మండల తహసీల్దార్ యార్లగడ్డ శ్రీనివాసరావు లంచం తీసుకుంటూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ూజదీ) అధికారులకు పట్టుబడ్డారు. ఫిర్యాదుధారుని నాన్న గారి పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని, ఫిర్యాదుధారుని పేరు మీద రికార్డులు మార్పు చేయడానికి అనుకూలంగా సంబంధిత అధికారులకు నివేదిక పంపేందుకు తహసీల్దార్ శ్రీనివాసరావు రూ.50,000/- లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ లంచం మొత్తాన్ని ఒక ప్రైవేటు వ్యక్తి అయిన చిన్నూరి అజయ్ సహాయంతో స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సమాచారం అందుకున్న తెలంగాణ ఏసీబీ అధికారులు ముందస్తుగా వల వేసి, లంచం లావాదేవీ జరుగుతున్న సమయంలో దాడి చేసి తహసీల్దార్‌తో పాటు ప్రైవేట్ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.ప్రభుత్వ సేవల కోసం లంచం అడిగే ఏ ప్రభుత్వ ఉద్యోగిపై అయినా కఠిన చర్యలు తప్పవని ఏసీబీ హెచ్చరించింది.

# బిజెపి ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ముట్టడి

– నిరుపేదల గుడిసెల తొలగింపుపై భగ్గుమన్న ఆగ్రహం
– ప్రభుత్వాల నిర్లక్ష్యనికి నిరసనగా హెచ్చరికలు

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 6**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు రామన్నపల్లె ప్రాంతం రాజకీయంగా ఉద్రిక్తంగా మారింది. గత ముప్పై సంవత్సరాలుగా పెద్దమ్మల కులస్థులకు చెందిన నిరుపేద కుటుంబాలు జీవనాధారం లేక బిక్షటన చేసుకుంటూ కరెంట్ సబ్ స్టేషన్ పక్కనే గుడిసెలు వేసుకుని నిస్సహాయ జీవితం గడుపుతుండగా, ఇప్పుడు అదే సబ్ స్టేషన్ అధికారులు గుడిసెలు ఖాళీ చేయాలంటూ రోజువారీగా వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. పేదలపై జరుగుతున్న ఈ అన్యాయాన్ని సహించబోమంటూ బిజెపి ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ముట్టడి నిర్వహించడంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.

ఈ సమస్య బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించి, గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలతో కలిసి ప్రత్యక్షంగా రంగంలోకి దిగారు. "మూలుగుతున్న నక్కపై తాటిపండు పడ్డట్టుగా, ఇప్పటికే ఆకలి, అనారోగ్యం, పేదరికంతో అల్లాడుతున్న ప్రజలపై అధికారులు మరో దెబ్బ కొడుతున్నారు. ఇది మానవత్వానికి మచ్చ" అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సబ్ స్టేషన్ ఎదుట ఘాటు నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "వానాకాలంలో గుడిసెల్లో నీళ్లు చేరి పిల్లలు, మహిళలు తడుస్తున్నారు. ఎండాకాలంలో ఎండలకు కాలిపోతున్నారు.



చలికాలంలో వణుకుతూ రాత్రులు గడుపుతున్నారు. దోమల కాట్లతో మలేరియా, డెంగ్యూ వంటి రోగాల బారిన పడుతున్నా, ఒక్క నాయకుడైనా ఈ పేదల వైపు చూసిందా?" అని ప్రశ్నించారు. పేదల కష్టాలు ఓట్లకు పనికొచ్చే వరకే గుర్తుకు వస్తాయని, ఆ తర్వాత పాలకులకు వారు కనిపించరని మండిపడ్డారు.

గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో నిరుపేదలకు ఆశలు చూపి చివరికి మోసం చేసిందని తీవ్ర ఆరోపణలు చేశారు. "కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఇళ్లు కట్టారు గానీ, అవి పేదల దాకా చేరలేదు. అర్హుల జాబితాలు, సర్వేలు అంటూ కాలం గడిపి పేదలను మోసం చేశారు" అని విమర్శించారు.

ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇస్తామని పెద్ద పెద్ద హామీలు ఇచ్చి రెండేళ్లుగా కాలయాపన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు నెలల కిందట డబుల్ బెడ్ రూమ్ అర్హుల జాబితా ప్రకటించి, ఇప్పుడు కుల ధృవీకరణ పత్రాల పేరుతో మరోసారి నిరుపేదలను కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారని ఎద్దేవా చేశారు. "ఓట్లు కావాలంటే పేదలు గుర్తుకు వస్తారౌ ఎన్నికలు ముగిసిన తర్వాత మాత్రం



పేదల కష్టాలు ఎవరికీ పట్టవు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని, ధర్మారం ప్రాంతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఈ నిరుపేదలకు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికలు రాకముందే ఇళ్లను కేటాయించకపోతే, బిజెపి ఆధ్వర్యంలో మరింత ఉగ్ర ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అవసరమైతే నిరుపేదలను నేరుగా ఇళ్లలోకి తీస్తుళ్లే బాధ్యతను బిజెపియే భుజాన వేసుకుంటుందని స్పష్టం చేశారు.

ఈ ఘాటు ఆందోళన కార్యక్రమంలో రాజేష్ ఠాకూర్, బచ్చు శివన్న, కొండ్లె నాగేష్, రాకేష్ ఠాకూర్, బల్సుకూరి రాజేష్, నిరూపరాణి, బూరుగుపల్లి రాము, ఇల్లందుల శ్రీనివాస్, విజిగిరి రవి, ఆవాంచ వెంకటేష్, ఎమనగండ్ల రామస్వామి, పోలు వెంకటేష్, నెల్లి రాజు, నాగపూరి విజయ్, గుర్రం పరుశురాం తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక నిరుపేదలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాల నిర్లక్ష్యనికి వ్యతిరేకంగా తమ ఆగ్రహాన్ని ఘాటుగా వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన

– సిరిసిల్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సిరిసిల్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు చట్టాలు, పిల్లల హక్కులు, బాలపర్యవేక్షణ, బాల్య వివాహాలు, బాలల హక్కుల రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వం గాలి పటాలకు ఉపయోగించే చైనా మాంజాపై నిషేధం విధించిందని, కాటన్ దారాలు మాత్రమే వాడాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు,కుంట శ్రీనివాస్, తవుటు మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆడెపు రాజేశం,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు న్యాయ సేవాధికార సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు రహదారి భద్రత కార్యాచరణఉ2026పై రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

# బద్ది పోచమ్మ తల్లి దర్శనానికి బారులు తీరిన భక్తులు

– అమ్మవారి దర్శనానికి రెండు గంటల సమయం
– భక్తులతో కిక్కిరిసిన క్యూలైన్లు
– అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ యంత్రాంగం

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని సోమవారం



దర్శించుకున్న భక్తులు మంగళవారం శ్రీ బద్దిపోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. సోమవారం భక్తులకు బతిపోచమా ఆలయంలో నిరంతర దర్శనం కల్పించినప్పటికీ, మంగళవారం శ్రీ బద్ది పోచమ్మ తల్లి దర్శనానికి భక్తులు బారులు తీరారు. భక్తుల రాకతో ఆలయ క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి భక్తులకు దాదాపు రెండు గంటల సమయం పట్టింది. నెత్తిన బోనంతో అమ్మవారికి నైవేద్యం, కల్లు సాక, బెల్లంసాక సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ సూపరిండెంట్ గుట్ట రాజు ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పరిశీలించి ఇబ్బందులు లేకుండా చూశారు. భక్తులకు క్యూలైన్లో మంచినీటి సౌకర్యాన్ని కల్పించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# జోగిపేట 14వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బుడోళ్ళల భుజంగం రావు

**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**



సంగారెడ్డి జిల్లా ఆందోలు- జోగిపేట మున్సిపల్ పట్టణంలో 14వ వార్డు కౌన్సిలర్ గా ఇదివరకే ఇదివరకు గెలుపొందిన వివిధ రాజక పార్టీల కౌన్సిలర్లు వారి సొంత ప్రయోజనాల కోసం పనిచేశారని భుజంగం ఆరోపించారు. ఇప్పటికైనా వార్డులో ఉన్న ప్రజలు వార్డు అభివృద్ధి చేసుకోవడం కోసం మీలో ఒకడిగా మీ ముందుకు వస్తున్న, ఇప్పటికే వార్డులో సమస్యలపై స్పందిస్తూ ఎప్పటికప్పుడు అందరికీ అందుబాటులో ఉంటున్నానన్నారు. ప్రజా సేవకే అంకితంగా ఉంటానని ఒక దృఢమైన నమ్మకంతో 14 వార్డ్ స్వతంత్ర అభ్యర్థిగా నన్ను ఆశీర్వదిస్తే తప్పకుండా వార్డు అభివృద్ధి తో పాటు అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని భుజంగం అన్నారు.

తెలుగు-వెలుగు
బుధవారం జనవరి 7, 2026

## సంచార జాతుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు

**– రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
తెలంగాణ రాష్ట్రంలోని సంచార జాతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని అఖిలభారత సమరసత కళా విభాగం రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని పద్మావతి కళ్యాణ మండపంలో 12 సంచార జాతి కులాల కుటుంబాల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా అప్పల ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో అత్యంత నిరుపేదలు,రాజ్యాంగ ఫలాలు అందకుండా నిర్లక్ష్యం చేయబడిన సంచార జాతి కులాల పట్ల తరతరాలుగా వివక్షత కొనసాగుతున్నదని,అందువల్ల తెలంగాణాలో సంచార జాతి ప్రజల మధ్య సమరసాతా వేదిక సర్వే నిర్వహించి వారి సమస్యలు ప్రభుత్వానికి నివేదిస్తుందని చెప్పారు. సంచార జాతి పిల్లలకు హైదరాబాద్ లో ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు.ప్రతీ ఆర్థిక బడ్జెట్లో సంచార జాతులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర వైద్యుల సంఘం కార్యదర్శి డా,, సురేంద్ర బాబు మాట్లాడుతూ సంచార జాతుల కుటుంబాలు పిల్లల్ని చదివించాలని, బిక్షటన మానేయ్యాలని, స్వాభిమానంగా బ్రతకాలని పిలుపునిచ్చారు. చలికాలం సందర్భంగా దాదాపు 200 కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి రామారావు, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, రాష్ట్ర నాయకులు గోపు బాలరాజు, సంతోష్ కుమార్, సామాజిక సమరసత కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆదికి ఆహ్వానం



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 8 నుండి 12 వరకు శ్రీ త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ ఈవో ఎల్.రమాదేవి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ఆరాధనోత్సవాలకు ఆహ్వానించారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు ఆశీర్వచన అందించి, స్వామివారి ప్రసాదంతో పాటు ఆరాధనోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. శ్రీ త్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు.

## అక్రమ ఇసుక తరలింపు... రికార్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ అర్బన్ మండల తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రికార్డ్ అసిస్టెంట్ నిరంజన్ ను సస్పెండ్ చేస్తూ మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఉత్తర్వులు జారీ చేశారు. వేములవాడ మూలవాగు నుండి గత కొంత కాలంగా జరుగుతున్న అక్రమ ఇసుక తరలింపు,అనుమతులకు సంబంధించి జరిగిన అవకతవకల్లో నిరంజన్ పాత్ర కీలకంగా ఉన్నట్టు ఆర్డీవో విచారణలో తేలడంతో, ఆర్డీవో సమర్పించిన నివేదిక ఆధారంగా అతడిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు తెలిసింది...

## రోడ్డు ప్రమాదాల నివారణకై వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలి



**– సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారిణి బేతి రజనీ దేవి**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రోడ్డు ప్రమాదాల నివారణకై వాహనదారులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని, వాహనదారుల జాగ్రత్తలతోనే ప్రమాదాలను నివారించవచ్చని సిరిసిల్ల సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారిణి బేతి రజనీ దేవి అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మన్ ఆదేశాల మేరకు సిరిసిల్లలోని ప్రైవేట్ స్కూళ్లలలో రోడ్డు ప్రమాద నివారణ చర్యల గురించి వాహనదారులు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రోడ్డు రవాణా ప్రమాదాలు అనే అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన పాఠశాలలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులను కేటాయించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ మెంబర్ సంగీతం శ్రీనాథ్, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ, రవాణా శాఖ కానిస్టేబుళ్లు సౌమ్య, రమ్య, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి ఉ ప్రాణ భద్రత మన చేతుల్లోనే

– జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో అవగాహన కార్యక్రమాలు
– రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలతో విద్యార్థుల్లో చైతన్యం
– హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు



**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 6**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు స్పష్టంగా పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రతి ఏడాది అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని, వాటిని నివారించాలంటే ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడమే ఏకైక మార్గమని ఆయన అన్నారు.
ఈ సందర్భంగా హుజురాబాద్లో రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల ప్రధాన లక్ష్యం విద్యార్థులలో చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, భవిష్యత్తులో వారు బాధ్యతాయుతమైన రోడ్ యూజర్లుగా మారేలా చేయడమేనని కంచి వేణు తెలిపారు.
వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, ఎరుపు లైట్ వద్ద వాహనాలను ఆపడం, వేగ పరిమితులను గౌరవించడం, పాదచారులు జీబ్రా క్రాసింగ్ను వినియోగించడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కార్లలో సీట్‌బెల్ట్ వినియోగం ఎంత ముఖ్యమో తమ వ్యాసాల ద్వారా వివరించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడటం ఎంత ప్రమాదకరమో చక్కగా విశ్లేషించారు.
కంచి వేణు మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన బాధ్యతగా భావించాలన్నారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను నిర్లక్ష్యం చేయడం వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఇది ఆందోళనకరమైన విషయమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
అలాగే ప్రజా రవాణా వ్యవస్థలో కూడా క్రమశిక్షణ తప్పనిసరిగా ఉండాలని, ఆటోలు, బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని సూచించారు. వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని, సరైన పార్కింగ్ విధానాన్ని పాటించాలన్నారు.
రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రభుత్వ సంస్థలు, విద్యా సంస్థలు కలిసి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని అన్నారు. విద్యార్థులే భవిష్యత్తు పౌరులని, వారిలో ఈరోజే చైతన్యం తీసుకురాగలిగితే రేపటి సమాజం మరింత సురక్షతంగా మారుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో హెల్మెట్ వినియోగంపై విభిన్న రూపాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన వివిధ శాఖల అధికారులను సన్మానించడంతో పాటు, వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తస్మా అధ్యక్షులు వెంకటేశ్వర్, జిల్లా తస్మా నాయకులు కోరం సంజీవరెడ్డి, హుజురాబాద్ పాఠశాల నిర్వాహకులు సతీష్, రాజకుమార్, రవీందర్ రెడ్డి, రవీందర్ కిరణ్, కోటి, రవాణా శాఖ సిబ్బంది, ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
మొత్తంగా రోడ్డు భద్రత నియమాలను పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరి చిన్న జాగ్రత్తే పెద్ద ప్రాణాలను కాపాడుతుందని వక్తలు ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేశారు.

## హుజురాబాద్ రాజకీయాల్లో కీలక పరిణామం

– సర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా పత్తి అనిత ఏకగ్రీవ ఎన్నిక
– మహిళా నాయకత్వానికి బలమైన గుర్తింపు



**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్:జనవరి 6**
హుజూరాబాద్ మండల సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షురాలిగా వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ పత్తి అనిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు సమావేశమై, గ్రామీణ అభివృద్ధి, సర్పంచుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.
మండలంలోని సర్పంచులంతా ఏకాభిప్రాయంతో పత్తి అనితను అధ్యక్షురాలిగా ఎన్నుకోవడం విశేషం. ఇది ఆమెపై సర్పంచులు ఉంచిన విశ్వాసానికి, ఆమె నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనంగా రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.
ఏకగ్రీవ తీర్మానానికి విస్తృత మద్దతు
పత్తి అనిత నియామకానికి మద్దతుగా చెల్పూర్, ఇందిరానగర్,రంగాపూర్, సింగపూర్
సహా పలు గ్రామాల సర్పంచులు తమ సంతకాలను చేసి తీర్మానాన్ని బలపరిచారు. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల నుంచి వచ్చిన మద్దతు కారణంగా ఈ ఎన్నిక మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది.
గ్రామీణ అభివృద్ధికి కొత్త దిశ
ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా ఎన్నికైన పత్తి అనిత మాట్లాడుతూ,
గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, సర్పంచుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, గ్రామస్థాయిలో సంక్షేమ పథకాలు పేదలకు అందేలా కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
అలాగే సర్పంచుల మధ్య ఐక్యతను పెంచుతూ, మండల అభివృద్ధికి సమిష్టిగా పనిచేస్తామని స్పష్టం చేశారు.
శుభాకాంక్షల వెల్లువ
పత్తి అనిత ఎన్నిక సందర్భంగా ఆమెకు మరియు ఆమె భర్త కృష్ణారెడ్డి దంపతులకు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సర్పంచులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలోనాయకుడు ప్రణవ్,మండల స్థాయి ప్రజాప్రతినిధులు,
గ్రామాల సర్పంచులు,
పార్టీ నాయకులు, కార్యకర్తలు
పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలియజేశారు.
మహిళా నాయకత్వానికి గుర్తింపు
సర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా మహిళకు అవకాశం రావడం హుజూరాబాద్ మండలంలో మహిళా నాయకత్వానికి లభించిన గౌరవంగా పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు మహిళలు నాయకత్వ పాత్ర పోషిస్తున్న తీరుకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.
భవిష్యత్తుపై ఆశలు
పత్తి అనిత నాయకత్వంలో సర్పంచుల ఫోరం మరింత బలోపేతమై,
గ్రామాల సమస్యల పరిష్కారానికి
అభివృద్ధి పనుల వేగవంతానికి
సర్పంచుల హక్కుల పరిరక్షణకు
పటిష్టంగా పనిచేస్తుందనే ఆశాభావాన్ని సర్పంచులు వ్యక్తం చేశారు.

## లక్ష్యంతో చదవండి..జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య



**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
విద్యార్థులు ఒక లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య అన్నారు. మంగళవారం జిన్నారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులు పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. సిలబస్ పూర్తి అయిందా, ప్రాక్టికల్స్ ఎప్పుడు ప్రారంభమవుతున్నాయి, హాల్ టిక్కెట్లు వచ్చాయా, పరీక్ష కేంద్రాల వివరాలు తెలుసుకున్నారా అంటూ ఆరా తీశారు. ఇంటర్ సెకండియర్ విద్యార్థులు ఎంసెట్, నీట్ తదితర పోటీ పరీక్షలకు ఎంతమంది సిద్ధమవుతున్నారో, ఏపరీక్షలు రాయాలనుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి మంచి కళాశాలల్లో సీట్లు పొందేలా కష్టపడి చదవాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచే సరైన ప్రణాళికతో చదువును ప్రారంభించాలని ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు సూచించారు. మీ కెరియర్ మొత్తం ఇంటర్ చదువు తోనే నిర్ణయమవుతుందని, క్రమశిక్షణతో, లక్ష్యంతో చదివితే తప్పకుండా విజయం మీ సొంతమవుతుందని కలెక్టర్ విద్యార్థులకు హిత బోధ చేశారు. అనంతరం కస్తూర్బా బాలిక విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పలు తరగతులను కలియతిరిగి పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి సిలబస్ పురోగతి, ప్రతిరోజూ జరుగుతున్న ప్రత్యేక తరగతులు, బోధిస్తున్న సబ్జెక్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతపై అడగగా విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థులు జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేలా లక్ష్యంతో చదవాలని కలెక్టర్ సూచించారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి అంటూ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, కస్తూర్బా బాలిక విద్యాలయ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత..ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

**–ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి**




**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
జాతీయ రోడ్డు భద్రత మహోత్సవం-2026 ను పురస్కరించుకొని, నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలపై వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు మంగళవారం సంగారెడ్డి మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కల్పించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి తెలియజేశారు.
ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాలలో మగవాళ్ళతో సమానంగా రాణిస్తున్న మహిళలు, మోటార్ రంగంలో కూడా మగవారికి సమానంగా రాణిస్తూ స్కూటీ, కార్ డ్రైవింగ్ కూడా చేస్తున్నారని ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిభందనలు పాటించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షతంగా ప్రయాణం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ భాయ్, వైస్ ప్రిన్సిపల్ రామిరెడ్డి, కో-ఆర్డినేటర్ డాక్టర్ వరలక్ష్మ, ప్రోగ్రాం ఆర్గనైజర్ శిల్పవల్లి, ట్రాఫిక్ ఎస్ఐ రాములు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

గురువారం జనవరి 1 2026

## నీళ్ల కోసం వరంగల్ కార్పొరేషన్ ముందు లక్ష్మపురం గ్రామస్తుల ధర్నా..





**తెలుగు వెలుగు వరంగల్ జనవరి 6**
త్రాగునీరు సమస్య తీర్చాలని కోరుతూ.. 26వ డివిజన్, 13వ బ్లాక్ సంబంధించిన లక్ష్మపురం ప్రాంతానికి చెందిన కాలనీవాసులు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు ఖాళీ బిందెలతో ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని లక్ష్మపురం త్రాగునీటి సమస్య గురించి మనవి, మేము అనగా 26వ డివిజన్ 13 వ బ్లాకు కు సంబంధించిన లక్ష్మపురం ప్రాంతానికి చెందిన ఎస్సి మాదిగ కులానికి చెందిన వారము గత కొంతకాలంగా మాకు సరిగ్గా వాటర్ రావడం లేదు దీంతో నీళ్ల లేక మేము చాలా ఇబ్బందులు పడుతున్నామని, ఇట్టి విషయాన్ని అనేకమార్లు సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు మనవి చేసినప్పటికీ స్పందించడం లేదు చార్ బోలి దగ్గర మీటర్ మెయిన్ కరెంట్ సప్లై లేక మాకు నీటి సరఫరా కావడం లేదు కావున, ఈ యొక్క సమస్యను త్వరగా స్పందించి తగిన చర్యలు తీసుకొని మాకు నీళ్లు వచ్చేలా చూడగలరని మనవి. ఈ నిరసన కార్యక్రమంలో సుజాత, భాగ్య, పద్మావతి, పాప విజయ, కన్నయ్య, సువాసిని విజయ, కళ్యాణి రమాదేవి, వసంత తదిరులు పాల్గొన్నారు.

## అన్నారం షరీఫ్ దర్గాలో.. ఘనంగా గంధం,ఉర్సు ఉత్సవాలు



**తెలుగు వెలుగు వరంగల్, జనవరి 6**
పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్‌లోని ప్రసిద్ధ హజ్రత్ సయ్యద్ యాకూబ్ షా వలీ (రహ్మతుల్లాహి అలైహి) దర్గాలో గంధం మరియు ఉర్సు ఉత్సవాలు సోమవారం రాత్రి భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.
ప్రతి సంవత్సరం నిర్వహించే ఉర్సు ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో చేపట్టినట్లు దర్గా పీఠాధిపతులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. దర్గా ఉత్సవాలు మూడు రోజులపాటు కొనసాగుతాయని,రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు హాజరుకానున్నారని వెల్లడించారు. భక్తుల సౌకర్యార్థం భోజనం, త్రాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్య ఏర్పాట్లు తదితర మౌలిక సదుపాయాలను సమకూర్చినట్లు వివరించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా భక్తులు పెద్ద సంఖ్యలో గంధం,ఉర్సు ఉత్సవాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్‌తో పాటు హైదరాబాద్ నుంచి వచ్చిన వక్ఫ్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఉత్సవాల నిర్వహణలో సహకరించిన విద్యుత్ శాఖ సిబ్బందికి, ట్రాఫిక్ సిబ్బందికి, శాంతిభద్రతలు పర్యవేక్షించిన పోలీసు అధికారులకు వక్ఫ్ బోర్డు ప్రతినిధులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో



**తెలుగు వెలుగు వరంగల్, జనవరి 6**
ఖిలావరంగల్ మండలం మామునూర్ గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్‌ను మండల ఎమ్మార్వో మహమ్మద్ ఇక్బాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. భోజనం లేదా ఇతర అంశాలపై ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం హాస్టల్ వార్డెన్‌తో మాట్లాడిన ఎమ్మార్వో, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశాల మేరకే ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు ఎమ్మార్వో మహమ్మద్ ఇక్బాల్ ఈ సందర్భంగా తెలిపారు.

## తీవ్రం అవుతున్న పిచ్చికుక్కల బెడద భైంసాలో ఒక్కరోజే 50 మందిపై దాడి

**తెలుగు వెలుగు నిర్మల్,జనవరి6**
కుక్కల స్వైర విహారంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. అవి దాడి చేసినప్పుడు హడావిడి చేస్తున్న అధికారులు తరవాత మరిచి పోతున్నారు. గ్రామం నుంచి పట్టణం వరకు కుక్కల బెడద తీవ్రం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తాజా నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఓ పిచ్చి కుక్క బీభత్సం సృష్టించింది. సోమవారం ఒక్కరోజే 50మందిపై దాడిచేసి గాయపరిచింది.ఈ పిచ్చికుక్క దాడిలో నలుగురు చిన్నారులు, 20 మంది మహిళలు, 26 మంది పురుషులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భైంసా ప్రభుత్వ ఆస్పత్రిలో కుక్క కాటు బాధితులు భారీగా చేరారు. ఆస్పత్రి వైద్యులు తక్షణం మెడికల్ సహాయం అందిస్తున్నారు. పిచ్చి కుక్కలను పట్టుకోవడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి సరైన పరిష్కారం రాలేదని ఆవేదన చెందుతున్నారు. శునకాల దాడులతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని వాపోయారు. తమ ప్రాణాలను కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పిచ్చి కుక్కల దాడులపై ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. శునకాల దాడులు ప్రతిరోజూ పెరిగిపోతున్నాయని చెబుతున్నారు. అధికారులు సకాలంలో స్పందించకపోతే తీవ్ర ఆందోళనలు చేపడతామని ప్రజలు హెచ్చరించారు. అధికారులు త్వరగా పిచ్చి కుక్కలను పట్టుకోవాలని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# వరంగల్, హనుమకొండలో.. ఘనంగా ఎస్ ఎల్ టి ఏ నూతన సంవత్సర- 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

» రాష్ట్ర భాషా ఉపాధ్యాయ సంస్థ ఆధ్వర్యంలో.. వరంగల్, హనుమకొండలో నూతన సంవత్సర- 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 6**
రాష్ట్ర భాషా ఉపాధ్యాయ సంస్థ ఎస్ఎల్టిఏ వరంగల్ జిల్లా 2026 క్యాలెండర్ గౌరవ వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అడ్లూరి వెంకటేశ్వర్లు ,గుండు రవి, వరంగల్ జిల్లా గౌరవాధ్యక్షులు డా. మడత భాస్కర్, వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కక్కర్ల దయాకర్ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలోజు శ్రీహరి, కనుగుల భద్రయ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడంబై ప్రవీణ్ శీలమంతుల అమర్ అదే విధంగా బొల్లోజు పరిపూర్ణాచారి రాష్ట్ర బాధ్యులు మద్రిపల్లి రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
నూతన సంవత్సర - 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ ఎల్ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్
రాష్ట్రభాషోపాధ్యాయ సంస్థ (ఎస్ ఎల్ టి ఏ) హనుమకొండ జిల్లా 2026 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక హనుమకొండ జిల్లా కార్యాలయంలో.. మంగళవారం ఎస్ ఎల్ టి ఏ ఉపాధ్యాయ సంఘం నాయకులతో కలిసి ఎస్.ఎల్.టి.ఏ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు, హన్మకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు వరంగల్ జిల్లా మహబూబాబాద్జిల్లా కార్యవర్గ సభ్యులు అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా అధ్యక్షులు పోలోజు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి కానుగుల భద్రయ్య, సంయుక్త కార్యదర్శి బొల్లోజు పరిపూర్ణాచారి, రాష్ట్ర బాధ్యులు జీవివి ప్రసాద్ రెడ్డి, మద్రిపల్లి రమేష్, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అడ్లూరు వెంకటేశ్వర్లు, గుండు రవి, గౌరవ అధ్యక్షులు మడత భాస్కర్, కక్కర్ల దయాకర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడుంబై ప్రవీణ్ కుమార్, శీలమంతుల అమర్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళ హక్కులు,ఎన్నికల హామీల అమలుకై పోరాడుదాం

» ఐక్య ఉద్యమాలతోనే మహిళలకు రక్షణ
» ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ





ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలుగా మాలోత్ ప్రత్యూష, ప్రధాన కార్యదర్శిగా కనకం సంధ్య

**తెలుగు వెలుగు వరంగల్, జనవరి 6**
సమాజంలో సగభాగమైన మహిళలను ఆర్థికంగా శారీరకంగా సామాజికంగా మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న పాలకుల విధానాలకు వ్యతిరేకంగా మహిళా హక్కులకై ఎన్నికల హామీల అమలుకై మహిళలు రాజకీయాలక తీతంగా పోరాడాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళ సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ పిలుపునిచ్చారు. మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం స్వరూప అధ్యక్షతన వరంగల్ లోని ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వంగల రాగసుధ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నప్పటికీ అవకాశాలు కల్పించడంలో పాలకులు వైఫల్యం చెందారని మహిళలను ఓటు హక్కుగా మాత్రమే చూస్తున్నారని, లింగ వివక్ష హింస ఆర్థిక అసమానతలు సామాజిక కట్టుబాట్లు పెంచి పోషిస్తూ మహిళలను వంటింటికే పరిమితం చేస్తున్నారని ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం మనువాదాన్ని అమలు చేయుటకు ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న సమాన వేతన హక్కు, గృహహింస నిరోధక చట్టం, వారసత్వ హక్కు, పని ప్రదేశాల్లో రక్షణ, ప్రసూతి ప్రయోజనాల హక్కు, గోప్యత హక్కు తదితర చట్టాలని అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఎన్నికల్లో మహిళలకు నెలకు రూ. 2,500 భృతి ఇస్తామని ఒంటరి మహిళలకు వితంతువులకు వృద్ధులకు రూ. 4000 వేల పెన్షన్ ఇస్తామని ఇంకా అనేక హామీలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో అమలు చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు? బేటి పడావో బేటి బచావో అంటూ గొప్ప మాటలు చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఆచరణలో మహిళలపై అఘాయిత్యాలు జరిగిపోతున్న పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు రాజకీయాలకతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.
అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలుగా మాలోత్ ప్రత్యూష, ప్రధాన కార్యదర్శిగా కనకం సంధ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగ సుధా తెలిపారు. జిల్లాలో మహిళా హక్కుల రక్షణకై మహిళలకు అండగా మహిళా ఉద్యమాలను ఉదృతం చేసేందుకు నూతన కమిటీ చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నూతన జిల్లా కమిటీ సభ్యులుగా ముత్యం లలిత కొత్తకొండ పూలమ్మ కైసర్ బేగం అందే వీరలక్ష్మ లెక్కలపల్లి దివ్య ఎండి ఆశా బేగం మంతెన సునీత లతోపాటు ఈక యమున పెండ్యాల లలిత మార్తసుధ లతోపాటు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్ లపై నిఘా ఉంచాలి

» హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 6**
గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండ ఉండేందుకు స్కానింగ్ సెంటర్ లపై పటిష్ట నిఘా ఉంచటంతో పాటు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో పి సి పి ఎన్ డి టి( గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం) జిల్లా మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథరిటీ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో ఈ సంవత్సరం జరిగిన జననాలలో లింగ నిష్పత్తి ఎలా ఉంది, అమ్మాయిల సంఖ్య ఏ మండలాల్లో తక్కువగా ఉందనే అంశాలపై సమీక్షించడం జరిగింది. వెయ్యి మంది బాలురులకు 925 మంది బాలికలు ఉన్నారని తెలుపగా అందుకు కారణాలను విశ్లేషించాలని, వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షమ, పోలీస్ శాఖలు దానికి అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. అలాగే అనుమానిత స్కానింగ్ సెంటర్ లపై పటిష్టమైన నిఘా ఉంచడమే కాకుండా డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని ఆదేశించారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ద్వారా మెడికల్ షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎంటీపీ కిట్ ల అమ్మకానికి సంబంధించిన రికార్డులను, డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లను పరిశీలించాలన్నారు. ముఖ్యంగా ఏఎన్ఎంలు,ఆశా లు, అంగన్వాడి కార్యకర్తలు అప్పటికే ఆడపిల్లను కలిగి ఉన్న గర్భిణీ స్త్రీలను, అలాగే మొదటి త్రైమాసికంలో నమోదు చేసుకున్న గర్భిణీ స్త్రీలను ఫాలోఅప్ చేయాలన్నారు. రేడియాలజిస్టులకు, గైనకాలజిస్ట్ లకు వర్క్ షాప్ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన మాట్లాడుతూ.. సురక్షతం కాని పద్ధతిలో గర్భస్రావాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించాలని, అలాగే పోక్సో కేసులలో బాధిత అమ్మాయిలను వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షమ శాఖ ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ ఎ.అప్పయ్య మాట్లాడుతూ.. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన లేదా చట్ట వ్యతిరేకంగా అబార్షన్లు నిర్వహించినా 6300-030940 నెంబర్ కు తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఈ.వి.శ్రీనివాసరావు, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, జిల్లా స్త్రీ, శిశు సంక్షమ శాఖ అధికారి జయంతి, మాతా శిశు సంక్షమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా, డాక్టర్ నవీన్,డెమో వి అశోక్ రెడ్డి, ఎస్ వో ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.


# శాతవాహన యూనివర్సిటీలో.. ఃలా విద్యార్థుల ఆందోళన!




**తెలుగు వెలుగు హైదరాబాద్, జనవరి 6**
శాతవాహన యూనివర్సిటీ లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఃలాం విద్యార్థులు మంగళవారం ఆందోళన చేపట్టి నిరసన తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని లా కాలేజీ లో నేటి నుంచి ఇంటర్నల్ II పరీక్షలు జరగాల్సి ఉంది.. కానీ అధికారులు కొంత మంది విద్యార్థులనే అనుమతిస్తాం అనడంతో విద్యార్థులు అంతా కలిసి మూకుమ్మడిగా పరీక్షలు బహిష్కరించి నిరసన తెలిపారు. ఇదే విషయం పై ప్రిన్సిపాల్ పద్మావతి మొత్తం 91 మందిలో 48 మందికే అనుమతిస్తామని అన్నారని, విద్యార్థులు వినకపోవడం తో అసలు లా విద్యార్థులకు బ్లాక్ లేదని, దయతో ఆర్ట్స్ బ్లాక్ లో అనుమతిస్తున్నామని, రేకుల షెడ్లలోకి వెళ్ళిపోవాలని అనుచిత వ్యాఖ్యలు చేశారని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి,శాతవాహన యూనివర్సిటీ లా విద్యార్థి అశోక్,మనోజ్, చంద్రశేఖర్,పవన్, అజయ్,సంపత్, గిరిబాబు లు మాట్లాడుతూ.. యూనివర్సిటీ రూల్స్ ఇప్పటివరకు మాకు ఇవ్వలేదని, అటెండెన్స్ విషయం తప్ప ఏమి మాట్లాడలేదని, ఏ విషయం కూడా సర్క్యులర్ జారీ చేయట్లేదని, కనీస మౌలిక సదుపాయాలు, హాస్టల్ వసతి కూడా లేవని, లైబ్రరీ లోకి కూడా విద్యార్థులను అనుమతించట్లేదని వారు ఆరోపించారు. రాష్ట్రంలోని మిగతా యూనివర్సిటీ లలో లా విద్యార్థులను అనుమతించే తీరు, అక్కడి క్లాస్ టైమ్ టేబుల్స్ తీరు అమలు చేయాలని, గతం లో న్యాయ విద్యార్థుల హాజరు శాతం పై డిల్లీ హై కోర్ట్ ఇచ్చిన తీర్పు కాపీ ని కూడా సబ్మిట్ చేశామని కానీ అలాంటివి ఏవీ తమకు పట్టవు, ఇది మా రాజ్యం, మేము చెప్పిందే రూల్ అంటున్నారన్నారు. కాలేజీ లో ఏ ఒక అంశంపై కూడా సర్క్యులర్ ఇవ్వరని, రూల్స్ బుక్ అడిగినా కూడా ఇవ్వడం లేదని, ఏది అడిగినా ఉన్నతాధికారులు బెదిరిస్తూ, వ్యక్తిగతంగా విద్యార్థులను టార్గెట్ చేస్తున్నారని, లా విద్యార్థులు ఇతర పీజీ వాళ్లతో కలవకుండా చేస్తూ, విభజించి పాలించాలని చూస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో లా విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలు సమాజ సేవకు దోహదం చేస్తాయి

» సత్య సుందర్ హెల్పింగ్ అండ్ ఫౌండేషన్ చైర్మన్ ఠాకూర్ గోపాల్ సింగ్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 6**
ఉచిత వైద్య శిబిరాలు, సమాజ సేవకు ఎంతగానో దోహదం చేస్తాయని సత్య సుందర్ హెల్పింగ్ అండ్ ఫౌండేషన్ చైర్మన్ ఠాకూర్ గోపాల్ సింగ్ పేర్కొన్నారు. బేగంబజార్ లోని సనాతన ధర్మశాల ఆవరణంలో సత్య సుందర్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ ఠాకూర్ గోపాల్ సింగ్ నేతృత్వంలో మెడిసిటీ ఆసుపత్రి సహకారంతో రెండు రోజులపాటు నిర్వహించిన ఉచిత మేగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. వైద్య శిబిరం ముగింపు సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందని అన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా ఒక మంచి ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని ప్రతి ఒక్కరు అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రతి పేదవానికి ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు గత రెండు సంవత్సరాలుగా విజయవంతంగా వైద్య శిబిరాలను నిర్వహించుకుంటూ ముందుకు వెళ్తున్నానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రెండు రోజుల నుంచి ఉదయం నుంచి సాయంత్రం వరకు, మొత్తం రోజు 2,000, మందికి పైగా, రోగులకు చికిత్సలు, అవసరమైన వారికి, మందులను ఉచితంగా అందజేశామన్నారు, ఈ వైద్య శిబిరానికి గోషామయిల్ నియోజకవర్గ నుండే గాక జియాగూడ, పటాన్ చెరువు, పాతబస్తీ, దళిత ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున రోగులు తరలివచ్చారు. ఈసారి గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో క్యాన్సర్స్ స్కానింగ్, పెట్ స్కానింగ్, నిర్వహించామన్నారు, ఈ కార్యక్రమంలో మెడిసిటీ ఆసుపత్రి సీఈవో ఈనీష్, రాజ్ పురోహిత్, సత్య సుందర్ హెల్పింగ్ అండ్ ఫౌండేషన్, ప్రతినిధులు, ఇందర్ పాల్ సింగ్, సందీప్ సింగ్, ఆకాష్ సింగ్, విశాల్ సింగ్, కుశాల్ సింగ్, తివారి సింగ్, సురేష్, మహేష్ గౌడ్, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అమెరికావెనిజులా మధ్య చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలు అంతర్జాతీయ నేరానికి సమానమని టీఎన్‌టీయూసీ (టిఎన్టియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తీవ్రంగా విమర్శించారు



**తెలుగు వెలుగు జనవరి 7 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం**
హుజూర్‌నగర్‌లోని మల్లన్న నగర్‌లో ఉపాధి హామీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మద్దురో మరియు ఆయన భార్య సిరియా యానూను బంధించి అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని అన్నారు.వెనిజులాలోని భారీ చమురు నిల్వలను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతోనే అమెరికా ఈ దాడి ప్రయత్నాలకు దిగిందని, ఇదే ట్రంప్ అసలు లక్ష్యమని ఆరోపించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి స్వాతంత్ర్యం సాధించిన భారతదేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, వెనిజులాలో జరుగుతున్న ఈ అన్యాయాన్ని తక్షణమే ఖండించాలని డిమాండ్ చేశారు. ఐక్యరాజ్యసమితి ఈ అంశంపై ప్రేక్షక పాత్రకే పరిమితమైందని, అమెరికా సామ్రాజ్యవాదాన్ని ప్రపంచ దేశాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ, సరైన చర్యలు లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఈ దాడి ప్రయత్నాలను టీఎన్‌టీయూసీ పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.
అదే సందర్భంలో ఉపాధి హామీ పథకంలో ప్రతిపాదిత మార్పులపై రోషపతి ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది గ్రామీణ కూలీల జీవనాధారమైన ఈ పథకంతోనే పట్టణాలకు వలసలు తగ్గాయని, కొత్తగా ప్రవేశపెట్టిన జి రామ్ జి పథకం అమలైతే తిరిగి గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల, పాత పద్ధతిలోని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, +ఉ=ుఎఉ+ పథకాన్ని సవరించాలని కోరారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ కార్మికుల హక్కుల పరిరక్షణకు అసెంబ్లీలో తీర్మానం చేయడం గర్వకారణమని కొనియాడారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే లేబర్ కోడ్లను కూడా రద్దు చేయాలని, పాత కార్మిక విధానాలనే తెలంగాణలో అమలు చేసేలా అసెంబ్లీలో మరో తీర్మానం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.
ఈ సమావేశంలో ఉపాధి హామీ నాయకురాళ్లు ఎం. శారద, రజిత జానకి, తిరుపతమ్మ, నాగమణి, భవాని తదితరులు పాల్గొని కార్మికుల సమస్యలను వివరించారు. ఉపాధి హామీ పథకం కొనసాగింపుపై రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గాలిపటాల తయారీలోచైనీస్ మాంజాఉపయోగిస్తే ఉక్కుపాదం తో అణచివేస్తాం ఎ ఎస్.స్పి విక్రాంత్ కుమార్ సింగ్



**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 6 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**
సంక్రాంతి పండుగ వేళ గాలిపటాల వాడకంలో నిషేధిత చైనీస్ మాంజా విక్రయాలు,వాడకంపై కఠిన చర్యలు తీసుకొనబడుతాయని భద్రాచలం ఎఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేశారు.
పక్షుల స్వేచ్ఛకు, అమాయక ప్రజల, వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను ఎవరైనా రహస్యంగా విక్రయించినా,నిల్వ ఉంచినా ఉపేక్షంచే ప్రసక్తే లేదని అన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు....
తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు లేదా నిల్వ చేసినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి గానీ, ఎఎస్పీ కార్యాలయ ఫోన్ నంబరు 87126821040 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.
ఈ విషయంలో ప్రజలు సహకరించాలని భద్రాచలంఎఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ కోరారు.

## ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు,

**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 6, 2026:**





మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు, పొరపాట్లు ఉన్నట్లయితే మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వకంగా అందించినట్లయితే సవరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం మంచిర్యాల జిల్లాలోని మున్సిపాలిటీ లు, మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 149 వార్డులకు గాను, 2 లక్షల 94 వేల 641 మంది ఓటర్లు ఉన్నారని, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 264, లక్షట్టిపేట మున్సిపాలిటీలో 30, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 68, చెన్నూరు మున్సిపాలిటీలో 36, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 45 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల విషయంలో అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని తెలిపారు. డి లిమిటేషన్ ప్రక్రియలో నిర్ధారణ చేసిన హద్దుల ప్రకారమే ముసాయిదా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని, మార్పులు ఏమైనా ఉన్నట్లయితే సరి చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు తమ పార్టీల నుండి బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేయాలని, తమ పరిధిలో డబల్ ఓట్ల సంబంధిత సమాచారం ఈ ఆర్ ఓ లకి ఇవ్వాలని, డబల్ ఓట్లు ఉన్నట్లయితే ఎ.డి.ఎస్. (ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా ద్వారా ద్వారా ఓటు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన ప్రచురించబడిన ఓటరు జాబితా ప్రకారమే ముసాయిదా జాబితా తయారు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ముసాయిదా ఓటరు జాబితాపై అందిన దరఖాస్తులను, అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 10వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పని చేసి స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి,





**●మంచిర్యాల జిల్లా రవాణా అధికారి గోపినాథ్,**

**తెలుగు వెలుగు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 6, 2026 :**
రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా రవాణా అధికారి గోపీనాథ్ తెలిపారు. మంగళవారం ఉత్సవాలలో భాగంగా లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో ఎం వి ఐ లు సిహెచ్. రంజిత్ కుమార్, ఏ. కిషోర్ చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా రవాణా అధికారి గోపీనాథ్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, రహదారులపై నియంత్రిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు రోడ్డుపై నడిచేటప్పుడు, బస్సులలో, ఆటోలలో ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. రహదారి భద్రత మాస ఉత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల బస్సుల ధ్రువపత్రాలు, స్థితిగతులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డోన్ డామినిక్, ప్రిన్సిపాల్ జోసెఫ్, సంబంధిత అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం,,






పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించిన శిశు సంక్షమ శాఖ అధికారులు,, తెలుగు వెలుగు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 6: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని మంచిర్యాల జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షమ శాఖ అధికారులు అన్నారు, మంగళవారం రోజున భీమారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాల్య వివాహాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు విజయ మాట్లాడుతూ బాలవిహాల వల్ల శారీరక మానసిక సమస్యలు తలెత్తుతాయని, విద్యాభివృద్ధికి ఆటంకం కలుగుతుందని అన్నారు, పాఠశాల విద్యార్థులకు బాల్య వ్యాహాలపై వ్యాసరచన పోటీలు పెట్టి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ కనకలక్ష్మ పాల్గొన్నారు

## స్వచ్ఛత పరిశుభ్రత సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా అవగాహన..






**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని సందర్శించిన కళాశాల ప్రిన్సిపాల్ : జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 1,2,3 ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నాగిరెడ్డిపల్లి ఏం బావి ఎర్రంబెల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరం నాలుగో రోజుకు చేరుకున్నాయి నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి ఉంటుందని తెలిపారు. ఈ శిబిరాలను కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మల్లేశం సందర్శించడం జరిగింది నాలుగు రోజులు భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత మరియు వాతావరణ మార్పు వలన వచ్చి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెక్క రాఘవేందర్ రెడ్డి మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు

## సాగు ఉత్పత్తి నిర్వహణపై రైతులు అవగాహన కలిగి ఉండాలి ,

**మంచిర్యాల జిల్లా సహకార అధికారి సత్యనారాయణ,**

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 6, 2026:**





వ్యవసాయ రంగంలో పంట సాగు ఉత్పత్తి నిర్వహణపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల జిల్లా సహకార అధికారి సత్యనారాయణ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల కార్యకలాపాలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి వరంగల్ కె. సి. టి. సి. ప్రిన్సిపల్ ఎల్ .యాకూబ్ నాయక్, ప్రధాన శిక్షణదారు భూసరపు శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణలో లర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్, ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్, మార్కెట్ లింకేజ్, డిజిటల్ లిటరసీ, డ్రోన్ - వ్యాపార కార్యకలాపాలపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని పంట సాగులో అధిక ఉత్పత్తి సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారిక పర్సన్ ఇంచార్జ్ లు, ఎఫ్ పి ఓ ల సి ఈ ఓ లు, అకౌంటెంట్లు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి కేటాయింపు,



**తెలుగు వెలుగు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 6:**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం బెజ్జాల గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలన చేసి కేటాయించడం జరిగిందని బెజ్జాల సర్పంచ్ వేముల స్రవంతి అన్నారు, బెజ్జాల సర్పంచ్ వేముల స్రవంతి మాట్లాడుతూ మహిళా భవన్, ఆహార ధాన్య ల నిల్వకి భవనం, గ్రామీణుల జీవనోపాధి కార్యకలాపాలకై భవనానికి స్థలాలను కేటాయించినట్టు వాటికి సంబంధించిన పత్రాలను మండల అధికారులకు అందజేయనున్నట్టు

## త్రిపుర గవర్నర్ గారిని కలిసిన భక్త రామదాసు గారివారసులు కంచర్ల.వెంకటరమణ.

**తెలుగు వెలుగు జనవరి 6 బ్యూరో చీఫ్**



త్రిపుర గవర్నర్ గా!! శ్రీ. నల్ల. ఇంద్రసేనారెడ్డి గారిని ప్రముఖ వాగ్గేయకారు లైన భక్త రామదాసు గారి 11 వ తరం వారసులు శ్రీ కంచర్ల. వెంకటరమణ త్రిపురగవర్నర్ గారిని హైదరాబాదులో కలిశారు. ఈసందర్భంగా భద్రాచలం క్షత్ర విశేషాలు తెలియజేశారు. స్వామివారి ముత్యాలఅక్షంతలు, భద్రాచల క్షత్ర మహత్యం మొదలగునవి గవర్నర్ గా..శ్రీ ఇంద్రసేనారెడ్డి గారికి అందించి. శాలువాతో సత్కరించారు.

